VISALAANDHRA VIJAYAWADA Phone No. 376.

1 పేజీలు 6 నయాపైసలు రిజిష్టర్డు నెం A 193

పంజాబ్ మండలి కాంగ్రెస్ ఎన్నికల్లో రెండుముఠాలవారి మధ్య కొట్లాట

పాటియాలా, సెప్టెంబరు 13

పంజాబ్ మండలి కాంగ్రెసు ప్రతినిధుల ఎన్నిక సందర్భంలో, కాంగ్రెసులోని రెండు ముఠాలవారికి మధ్య ఇక్కడ కొట్లాట జరిగింది. పంజాబ్ ప్రదేశ్ కాంగ్రెసు కమిటీ ఆఫీసుకు పంటికే పోలీసులు రావించబడ్డారు. ఇది గేమన్ మంత్రి సర్దార్ గ్యాన్‌సింగ్, ఆతని మద్దతు ఎన్నికల్లో నెగిలినట్లు ప్రకటించారు. రెండవ ముఠా ఎన్నికల్లో పాల్గొనలేదు.

విశాలాంధ్ర

706097

సంపుటి 7 * విజయవాడ సోమవారం భాద్రపదం 21-1880 [సెప్టెంబరు 1-1958] * సంచిక 177

Iris Inks for ALL PENS IN FIVE COLOURS

ఐరిస్ సిరాలు

ఫౌన్‌టెన్ కలాలకు చాలా మంచివి.

తయారు చేయువారు :

Research Chemical Laboratories,

Madras-4, Bangalore-3 New Delhi-1.

తూర్పాసియానుండి అమెరికా సేనలను వైదొలగించేది లేదట

సోవియట్ ప్రధాని నికిటా కృశ్చేవ్‌కి లేఖ రాస్తూ ఐసెన్‌హోవర్ స్పష్టీకరణ

తైవాన్ రంగంలో సైనిక చర్యలను మాను కోవలసింది చైనావారేగాని, తాముకాదట

న్యూయార్క్, సెప్టెంబరు 13

తూర్పాసియా రంగంనుండి అమెరికాసేనలు వైదొలగ నంతవరకూ అక్కడ శాంతి నెలకొనడం కల్ల అని హెచ్చరిస్తూ ఇటీవల సోవియట్ ప్రధాని కృశ్చేవ్ రాసిన జాబుకి అమెరికా అధ్యక్షుడు ఐసెన్‌హోవర్ నేడు జవాబుసంపారు. "అంతర్జాతీయ కమ్యూనిజం లక్ష్యాలను సాధించుకోవాలనే ఉద్దేశమే" యీ లేఖలో కనబడుతున్నదనీ, కృశ్చేవ్ సూచించినట్లు తూర్పాసియా రంగం నుండి తమ సేనలను ఉపసంహరించుకొనే ఉద్దేశం అమెరికా ప్రభుత్వానికి లేదనీ, ఐసెన్‌హోవర్ తెలిపారు.

ఆ జాబులో ఇంకా ఇలా వుంది:

"తైవాన్ రంగంలోని ప్రస్తుత పరిస్థితిని తొలగించేందుకు దోహదకరమయిన సమరస ధోరణి మీజాబులో కనబడడంలేదని చెప్పడానికి విచారిస్తున్నాను.

"చైనా, తైవాన్ రంగం పరిస్థితిని గురించి మీరు రాసిన విషయాలను చూస్తే అంతర్జాతీయ కమ్యూనిజం లక్ష్యాలను సాధించుకునే ఉద్దేశమే కనబడుతున్నదిగాని, వాస్తవ విషయాలకు చిత్రించాలన్న దృష్టి కనబడడంలేదు అంటే కాదు. నిదానించమనుకుంటిగా సలహా ఇస్తూ చైనా కమ్యూనిస్టు నాయకులకు మీరు జాలు కాదులేదన్న విషయాన్ని కూడా నేను గమనించాను.

"అమెరికా చర్యలను పాక్షిక దృష్టిలో ఖండించడమే మీ జాబు ఉద్దేశం కానట్లయితే, శాంతిసాధనకై సామరస్యాన్ని సాధించాలన్నదైఖరిని ప్రతిబింబించడమే దాని లక్ష్యమైతే, చైనా కమ్యూనిస్టు నాయకులు తమ సైనిక చర్యలను కట్టిపెట్టి తైవాన్ సమస్యా పరిష్కారానికి శాంతియుత మార్గాన్ని చేపట్టవలసిందిగా మీరు నచ్చజెప్పాలని నేను సూచిస్తున్నాను.

"తైవాన్ రంగంలో శాంతిని భంగపరుస్తున్న సమస్యలను పరిష్కరించడానికి సంప్రతింపుల పద్ధతిని నమ్ముకోవలసిందిగా చైనా కమ్యూనిస్టు నాయకులకు మీరు సూచించవచ్చు.

విళంబినామ సంవత్సర
చాంద్రమాన భాద్రపదమాసం
శుద్ధ విదియ సా. 1-33
హస్త మ. 3-27

విశాలాంధ్ర

సోమవారం 15-9-58
శకమాన భాద్రపదం 24-1880

వింత వాదన

రాజకీయ పార్టీలకు జాయింట్ స్టాక్ కంపెనీలు విరాళాలిచ్చే అంశంపై రాజ్యసభలో జరిగినచర్చలలో కేంద్ర మంత్రి లాల్‌బహదూర్ శాస్త్రి చేసిన వాదనలు విచిత్రంగా వున్నాయి. కంపెనీల నుండి విరాళాలు పుచ్చుకోవటంలో తప్పులేదని, అయితే ఇది రహస్యంగా కాక బహిరంగంగా జరగాలని ఆయన వాదించారు.

ప్రజాస్వామ్యం ప్రాథమిక దశలో ఉన్న భారతదేశంలో రాజకీయ పార్టీలకు కంపెనీలు పెద్ద మొత్తాలు విరాళాలివ్వడం సత్సంప్రదాయం కాదని. బొంబాయి, కలకత్తా హైకోర్టులు గడ తీర్పులిచ్చాయి. వాటిని పురస్కరించుకొని రాజ్యసభలో కమ్యూనిస్టు నాయకుడు శ్రీ భూపేష్‌గుప్త కంపెనీ చట్టానికి సవరణ ప్రతిపాదించిన సందర్భంలో పై చర్చ జరిగింది.

గుత్తపెట్టుబడిదారులు, అధికారంలో ఉన్న రాజకీయపార్టీకి లక్షలు, కోట్లు విరాళాలివ్వటం, అందుకు ప్రతిఫలంగా అధికారపార్టీ లోపాయికారీగా ఆ పెట్టుబడిదారులకు కొన్ని సౌకర్యాలు కలిగించటం 'ప్రజాస్వామ్య' రాజ్యాలుగా చలామణీ అవుతున్న దేశాలలో పరిపాటి. అమెరికాలో ఈ పద్ధతి పరాకాష్ట నందుకున్నది.

భారతదేశంలో కూడా ఇట్టి దుష్ట సంప్రదాయాన్ని కాంగ్రెసు ప్రారంభించింది.

1957 లో తాతా కంపెనీ 10 లక్షల 30 వేల రూపాయలు కాంగ్రెసుకు విరాళమిచ్చింది. తాతా కంపెనీకి చెందిన ఐరన్ అండ్ స్టీల్ కంపెనీ పశ్చిమ బెంగాల్ కాంగ్రెసుకు 2½ లక్షలను విరాళంగా ఇచ్చింది. ఎన్నికల సమయంలో డబ్బు అవసరమైనప్పుడల్లా వివిధ రాష్ట్రాలలోని కాంగ్రెసుపార్టీలు గుత్త పెట్టుబడిదారుల నుండి, భూస్వాముల నుండి పెద్ద మొత్తాలు విరాళాలుగా పుచ్చుకుంటున్న విషయం జగద్విదితం. సంస్థకు విరాళాలుగా ఇచ్చే మొత్తాలతోపాటు అధికార పదవులలో వున్న వ్యక్తుల బహుమతుల రూపంలో పెద్ద మొత్తాలను ముట్టచెప్పడం కూడా పరిపాటి అయింది

దీనికి ప్రతిఫలంగా కాంగ్రెసు ప్రభుత్వాలు గుత్త పెట్టుబడిదారులకు బహిరంగంగాను రహస్యంగాను ఎన్నో సౌకర్యాలు కల్పిస్తున్నాయి.

తాతా రైలు ఇంజన్ల కర్మాగారంనుండి హెచ్చు ధరకు రైలింజన్లను కేంద్ర ప్రభుత్వం కొనుగోలు చేసిన ఫలితంగా లక్షలమొత్తం ప్రజాధనం దుర్వినియోగమైందని ఇదివరకే వెల్లడైంది అసలు ఆ కంపెనీకి కావలసిన మూలధనంలో హెచ్చుభాగం ప్రభుత్వమే పెట్టుబడి పెట్టినట్లు కూడా బహిర్గతమైంది తాతా కంపెనీ కాంగ్రెసుపార్టీకిచ్చిన విరాళాలకుగాను, ఆ సంస్థకు ప్రతిఫలం ముట్టిందను వ్యక్తమగదా.

ముడి గుత్తపెట్టుబడిదారీ వ్యాపారసంస్థ అయినదాల్మియా కంపెనీ వీటాలులో జరిగిన ఎన్నికలలో కాంగ్రెసుపార్టీకి అయిన ఖర్చునంతా భరించింది. ఈ కంపెనీ ఇతర విధాలుగా గనందుర్వినియోగం చేసినందుకుగాను ప్రస్తుతం ప్రభుత్వం ఒక విచారణ జరుపుతున్న విషయం పాఠకులకు విదితమే.

ఇలాంటి ఉదాహరణలను వివిధ రాష్ట్రాలనుండి ఎన్నిటినైనా పేర్కొనవచ్చు.

ఈ వాస్తవ విషయాలన్నిటినీ కప్పిపుచ్చుకుంటూ, కేంద్ర వాణిజ్యమంత్రి శ్రీ లాల్‌బహదూర్ శాస్త్రి ప్రసంగించటం ఆశ్చర్యకరం. గుత్తపెట్టుబడిదారులతో కాంగ్రెసు పార్టీకి ఏర్పడిన సంబంధాలను మరుగుపరచుటానికే ప్రతిపక్ష పార్టీలపై ఆయన దాడిచేశాడని కూడా స్పష్టం.

భారతదేశంలో ప్రజాస్వామ్య వ్యవస్థ ప్రారంభదశలో ఉంది. ఈ దశలోనే కొన్ని సత్సంప్రదాయాలను మనం ఏర్పరచుకోవటం అత్యవసరం. కంపెనీలు రాజకీయపార్టీలకు విరాళాలివ్వరాదన్న నిషేధం అట్టి సత్సంప్రదాయాలలో ఒకటి.

కేంద్రప్రభుత్వం ఇందుకు అంగీకరించక పోవటమంటే, నిష్పాక్షికమైన హైకోర్టు తీర్పును అది ఖాతరు చేయడం లేదనీ, గుత్తపెట్టుబడిదారులతో తమ పార్టీకిగల సంబంధాలను దాచిపెట్టుకోడానికిబదులు దృఢతరం చేసుకోవాలనే వాంఛిస్తున్నదనీ చెప్పవలసి ఉంటుంది.

పారిశ్రామిక వివాదాలలో కోర్టుల అనుచిత వైఖరి

న్యూఢిల్లీ, సెప్టెంబరు 12

పారిశ్రామిక వివాదాల చట్టం క్రింద నియమించబడిన కోర్టులు, ట్రిబ్యునళ్లు యిచ్చే తీర్పులను మార్పు చేసే అధికారం సుప్రీంకోర్టుకు, హైకోర్టులకు లేకుండా చేయాలని సూచిస్తూ, కమ్యూనిస్టు సభ్యుడు శ్రీ టి. సి. ఎస్. మీనన్ ప్రతిపాదించిన అనధికార తీర్మానాన్ని లోక్‌సభ నేడు తిరస్కరించింది.

కమ్యూనిస్టు సభ్యులు శ్రీ కె. టి. కె. తంగమణి, శ్రీ ప్రభాత్‌కర్ సంగ్లా తీర్మానాన్ని సమర్థిస్తూ ప్రసంగించారు. కాంగ్రెసు సభ్యుడు ఎస్. ఆర్. ఘోష్ దీనిని వ్యతిరేకించారు

జాతీయ ట్రేడ్ యూనియన్ కాంగ్రెసు నాయకుడు డాక్టర్ జేకొబ్ మాట్లాడుతూ, తాను ఈ తీర్మానంలోని భావాన్ని మాత్రం బలపర్చుతున్నానని చెప్పారు.

కేంద్ర కార్మికశాఖ ఉపమంత్రి శ్రీ అవిదిగ్ ఈ తీర్మానాన్ని వ్యతిరేకించారు కోర్టుల అధికారాలను తగ్గించటానికి వీల్లేదన్నారు.

శ్రీశైలం భద్రాచలాలకు మంచినీరు సరఫరా

హైదరాబాద్, సెప్టెంబరు 12

ఆంధ్ర ప్రభుత్వం గ్రామసీమల నీటిసరఫరా జాతీయ పథకంకింద శ్రీశైలం, భద్రాచలాల్లో మంచినీటి సరఫరాకు ఒక పథకాన్ని రూపొందించింది.

శ్రీశైలానికి 7 లక్షలు ఖర్చు అవుతుందని అంచనా వేశారు. నిర్వహణకు ఏటా 86 వేలు. భద్రాచలానికి 4 లక్షల 24 వేలు ఖర్చవుతుంది నిర్వహణకు ఏటా 13 వేలు.

పాట్నా, సెప్టెంబరు 13

ఈ నెల 15 వ తేదీనుండి బీహార్‌లోని జిల్లా బోర్డులకు, పంచాయితీ సమితులకు రాష్ట్ర ప్రభుత్వమే స్వయంగా నడుపుతుందని బీహార్ గవర్నర్ శ్రీ కె. కె. దత్తన్ జారీ చేశారు

సోవియట్ ప్రజాదరణను చూరగొన్న మహాకవి శ్రీ శ్రీ

1957 లో మాస్కో లో ప్రపంచ మైన ఆసియా కవులు అనే సంపుటిద్వారా సోవియట్ ప్రజలకు పరిచయమైన కవితలలో ఆంధ్ర మహాకవి శ్రీ శ్రీ ఒకరు.

అతని హృదయంలోనుంచి మన హృదయాలలో ప్రవహించే ఉత్సాహాలు స్ఫురిస్తాయని అని పిస్తాయి. మానవత్వంగల, మానవాళి ఉజ్వల భవితవ్యంపట్ల శ్రీ శ్రీకి వున్న గాఢవిశ్వాసం, ఉద్వేగమైన ఆయన గొంతుక సోవియట్ పాఠకులమీద ఒక చెరగని ముద్రను వేశాయి

ఈ సంపుటిలో చేర్చబడిన ప్రపంచ కవితలలో ఈ ప్రపంచ సంపదలన్నింటికీ 'ఇక్కడ భూమి పూవులకూ, పాడి చేతాడకలకు, అనంత రోచులకు, అయిదారీదుల పొట్లాలకూ, మీరే వారసులు' అంటాడు. మీరే సమస్త విశ్వం, మీరే లోకపు భాగ్యవిధాతలని పాఠకప్రపంచంతో ప్రకటిస్తాడు.

అన్యాయాలు, అధికారాలు, ఏడుపులు, క్షామాలు లేని లోకాన్ని కలగంటున్న యీ కవి, సాంఘిక అసమానతనీ, కలహపాలకుల రాష్ట్రాన్నీ ఖండిస్తూ మంచి రాజు తుంది నని చీటి తల్లి కథ తప్పదని అంటాడు. 'మనో ప్రపంచం' అన్న నాటకంలో కవి: మానవుడు అమరుడు! భవిష్యత్తుని కీర్తించండి! మానవుడికి రావాలి మంచిరోజులు! అని ఆశాభిప్రాయాలు ఆయన కవిత్వానికి రూపిరి, మకుట ప్రాయమైన 'ఆ భావన సోవియట్ ప్రజలకు, వారి జీవిత ధర్మానికి అతి సన్నిహితమైనది.

సోవియట్ పాఠకులకు ఆసక్తిదాయకమైన మరొక గీతం 'భిక్షు కర్షీయసి', కష్టజీవులపట్ల ఆయనకుగల గాఢమైన సానుభూతి, పట్టణంలో బ్రతుకుతామని కూలికిపోయిన 'బాటసారి'లో సున్నితమవుతుంది. మిథ్యావాదిలో కవి, గొప్ప వ్యంగ్యకారుని లా సాక్షాత్కరిస్తూ లోకం మాయం టావా? అని నిలదీసి అడుగుతాడు.

శ్రీ శ్రీ కృతులన్నింటిలో సమగ్రమైన పరిచయం లేకున్నప్పటికీ ఆయన సుదీర్ఘ భావుకతను, నిరతిశయ కాల్పనికతను సందర్భ వస్తువిస్ఫుటతనీ ఊహించుకోవచ్చు శ్రీ శ్రీ 'మహాప్రస్థానా'నికి యోగ్యతా పత్రాన్నిచ్చిన సుప్రసిద్ధ తెలుగు రచయిత చలం'లో గాలిదెబ్బలకింద ఎగిరిపడే సముద్రపు తుఫాను గర్జన, దిక్కులేని దీపపు మూగ వేదన, నలిగింద నలిగిన చీపురు కాళ్ళు విరిగిన చప్పుడు, నీళ్ళు లేక ఎండిపోతున్న గడ్డిపోచ ఆర్తనాదం శ్రీ శ్రీ కవితలో ధ్వనింప జేస్తాడన్న విమర్శతో ఎవరైనప్పటికీ ఏకీభవిస్తారు.

శ్రీ శ్రీ లో లిరికల్ భావాలు తక్కువ. ప్రకృతి వర్ణనలు మెరుగైన వాటిమీదికి ఆయన దృష్టి అంతగా పోదు. కానీ వర్తమానం ఆయన కంఠంలో ప్రతిధ్వనిస్తూంటుంది. 'కవితా! ఓ కవితా!'లో అంటాడు శ్రీ శ్రీ:

'... సహస్రాంతర్నిబిడ నిఖిల గానం,
భూకంపాలు, ప్రభుత్వపతనాలు, విప్లవం, యుద్ధం,
అన్నీ నీ చైతన్యం!
నీ విశ్వరూప సాక్షాత్కారం!
...ఇంతా నేనేం విన్నానా?
...రమ్మెకట్టినకూలీల,
...రమ్మెకట్టినకూలీల భార్యల, బిడ్డల
ఆకటి చీకటి చిచ్చుల
హాహాకారం! ఆర్తారావం!...'

విన్నాను అని

తనకు ఈ లోకాలను సాక్షాత్కరింపజేసి, తన 'కవితా'ను

...'నా జాతిజనులు పాడుకొనే మంత్రంగా మ్రోగిపోవాలని,
నా ఆశాశాలను
లోకానికి చేరువగా
నా ఆదర్శాలను
సోదరులంతా పంచుకొనే
వెలుగుల రవ్వల జడిగా...'

చెయ్యబోతున్నానంటాడు.

శ్రీ శ్రీ ఆంధ్రావళికి ఒక వేదిక అయినాడు 1930 ప్రాంతాలలో ఆయన రచించిన 'మహాప్రస్థానం' అనగు విప్లవ యువ ప్రజలకానికి సమగ్రమైంది.

శ్రీ శ్రీని పరిచయం చేయడానికి సోవియట్ పాఠకుడికి మయకోవస్కీ సమానంగా కనపడుతుంటాడు. సోవియట్ కవిత్వంలో మయకోవస్కీకి ఎటువంటి స్థానం వున్నదో శ్రీ శ్రీకి తెలుగులో అటువంటి యువలోకంలో స్థానం వున్నది. కవిత్వానికి ఒక ఉద్యమరూపాన్ని శ్రీ శ్రీ ఏర్పరచి, దానికి ఉద్యమంగా నే గాక తెలుగులో ఒక సాంఘిక శక్తిని, కవిత్వానికి పితామహుడైనవాడు

సమాజంలో, జీవితంలో కవిత్వానికి, సాహిత్యానికి వున్న స్థానాన్ని గురించిన శ్రీ శ్రీ అభిప్రాయాలు, సోవియట్ పాఠకుల ప్రియతమ కవి భావాలకు చేరువగా ఉన్నాయి ఇటీవలరచించిన 'కావ్యప్రయోజనం' అన్న పాటలో శ్రీ శ్రీ కవితా ప్రయోజనాన్ని సూచించాడు. కవిత్వం ప్రజాభ్యుదయానికి సాధన కావాలని నిస్సందేహంగా చెప్పాడు. 'లోకానికి పనికివచ్చేవాడే మనశాలపు రచయిత' అన్న మయకోవస్కీ మాట నాకు ఇక్కడ స్ఫురింపజేస్తున్నది.

మయకోవస్కీ కృతులు తెలుగులో వెలయడానికికూడా కారకుడు శ్రీ శ్రీయే. 'మానవుడా!' అన్న మహత్తర గీతాన్ని వ్రాసిన యీ విప్లవకవి సోవియట్ ప్రజలకు ప్రియపాత్రుడు కావడంలో ఆశ్చర్యం లేదు.

ప్రకృతిని సంశోధించి, సృష్టి హర్మ్యాలను వెలికితీసి, సృష్టికి ప్రతి సృష్టిచేసి, ప్రకృతి మీద విజయాన్ని సాధించే విప్లవకారిని, సాంఘిక అన్యాయాలమీద నిరంతరం తిరుగుబాటుచేసే ఉన్నత మానవుణ్ణి ప్రస్తుతిస్తాడు 'మానవుడా!' అన్న ఉజ్వలగీతంలో శ్రీ శ్రీ, సృష్టికి మానవుడే మకుటధారి అని నిరూపిస్తాడు

ఇందులోని కవి సమయాలు, భావించిన వైఖరి గోర్కీ మానవుణ్ణి మన మనస్సుమీదికి తెస్తాయి. గోర్కీ తొలిరచనలతో యీయన తొలిరచనలకు కొంత వారూప్యం వున్నది

కాయం తొలిరచనలోని కల్పనకు ప్రతిలో వలలదాస్యనుంచి మేల్కొన్నట్టున్న కోట్లాది భారతి మల స్వాతంత్ర్యప్రేమికుడి ఉజ్వల ప్రేరణ అయినది.

శ్రీ శ్రీ ప్రతిభావంతులైన భారతీయ రచయితలతో బాటు మా సోవియట్ దేశానికి ఆప్తమిత్రులని మాకు తెలుసు. 1941 లో జాతీయంగా వున్న సోవియట్ దేశంమీద జర్మన్ ఫాసిస్టులు దాడిచేసి తీవ్రమైన సూతుకతతో తలపడినప్పుడు, సోవియట్ వైమానిక దళాలు ప్రతిదాడుల్ని ప్రారంభించినప్పుడు శ్రీ శ్రీ సోవియట్ ప్రజలపట్ల, వారి విజయాలకాశంపట్ల తనకున్న గాఢ విశ్వాసాన్ని ప్రకటిస్తూ సోవియట్ దేశాన్ని 'వ్యక్తి స్వాతంత్ర్యసిద్ధ స్వాతంత్ర్య దాతా!' 'ఎతిత నర్గిత ప్రపంచ త్రాతా!' అని సంబోధిస్తూ మహోజ్వలమైన యీ పిలుపు నిచ్చాడు:

'...గర్జించు రష్యా!
గాండ్రించు రష్యా!
వజ్రసంకల్పం పలికించు రష్యా!
దౌర్జన్యాన్యాయం ధ్వంసించు
రష్యా!
లేలే, రష్యా!
రారా, రష్యా!
రష్యా! రష్యా! రష్యా! రష్యా!
పుష్కిన్, గోగోల్, చెకోవ్,
టాల్‌స్టాయ్
టాల్‌స్టాయ్ పస్కీ, గోర్కీ, కూప్రిన్,
స్వీ ఉద్రోట్టులై
జీవితం మథియించి
పావనంకంనుండి పద్మాలు
పుట్టించి,
కార్మిక స్వర్గాన్ని కలగన్న
రష్యా!
రష్యా! రష్యా! రష్యా!
నా రష్యా!
.....
కార్మికులు కర్షకులు, తాడితులు పీడితులు
కరటాలుగా పొంగి తిరగబడుతున్నారు!
కోటిగొంతులు నిన్నుకోరి
రమ్మన్నాయి!
కోటి చేతులు నిన్ను పిలిచి
న్నాయి!
జై అంటూ రష్యా!
జై అంటూ రష్యా!
లేలేలే, రష్యా!
రారారా, రష్యా!
రష్యా! రష్యా! రష్యా!
ఓ రష్యా!!!"

సోవియట్ దేశ విజ్ఞానశాస్త్ర పరిషత్తుకు చెందిన ప్రాచ్యభాషా విభాగ ప్రవీణులు ఇప్పుడు శ్రీ శ్రీ కవిత్వాన్ని అధ్యయనం చేస్తున్నారు ఆయన కృతులను రష్యన్ భాషలకి అనువదించి ముద్రణకు సిద్ధపరుస్తున్నారు.

ఇటీవల తెలుగు కవులలో సుప్రసిద్ధుడైన శ్రీ శ్రీ కవిత్వాన్ని సమగ్రంగా అధ్యయనం చెయ్యడానికి సోవియట్ పాఠకుడికి త్వరలో అవకాశం లభించనున్నది.

ఇటీవల రచించిన 'కావ్యప్రయోజనం' అన్న గీతంలో శ్రీ శ్రీ "కవితనవత, మానవతల సంప్రతీకరణ" కుదురుతాడు. ఈ రెండు గుణాలూ ఆయన కవితలో ప్రతిభాసిస్తున్నాయి.

"చెప్పబడని దానిని చెప్పడం", "పచ్చటి ప్రజల మనస్సులమీద తొలకరివానల కురిపించడం" శ్రీ శ్రీ (శ్రీరంగం శ్రీనివాసరావు) కవితా ధర్మం. తన కవిత్వం, తన సోదరులతో పంచుకొనే వెలుగుల రవ్వల జడిగా వర్షించాలన్న లక్ష్యసిద్ధికే ఆయన నిరంతరం తన రచనలద్వారా కృషి చేస్తాడు.

సర్వార్థ సాధక ఆహారం

హైదరాబాద్, సెప్టెంబరు 13

సర్వార్థ సాధక ఆహారం కోసమని కేంద్ర ప్రభుత్వం "కోట్లాది జనానికి కూడు"అనే సంస్థానికి లక్షరూపాయలు సంతాపం చేసిందని ఆ సంస్థ అధ్యక్షుడు, కేంద్ర సహకార మంత్రి అయిన శ్రీ సంజీవయ్య దేశముఖ్ నేడిక్కడ పత్రిలవారితో చెప్పారు

రోజుకు అయిదువందల్ల సర్వార్థ సాధక ఆహారాన్ని తయారుచేసే ఫ్యాక్టరీ స్థాపనకోసం ఐదారు వారాలకూడా కొంత ధనసహాయం చేయగలమన్నారు ఈ ఫ్యాక్టరికి 9 లక్షల ఖర్చు కావలసిన్నారు.

అమెరికా సర్వార్థ సాధక ఆహార సంస్థాపించి మిస్టర్ జోడ్ అనే అధికారి ఈ దేశానికి వచ్చినప్పుడు 1956 లో ఈ "కోట్లాది జనానికి కూడు" అనే సంస్థ ఏర్పడింది. అప్పటి నుండి ఆంధ్రలో తయారైన సర్వార్థ సాధక ఆహారం 60 వేల టన్నులు పనకు విలువ ఇచ్చినదనీ దాన్ని పంపిణీ చేయవలసి వచ్చినదని శ్రీ దేశముఖ్ చెప్పారు.

కరాచీ దగ్గర లస్‌బేలా వద్దలో పడవ ప్రమాదంలో 50 మంది మునిగి పోయారు.

పాత్రికేయులు నెదుర్కొంటున్న సమస్యలపై కార్యదర్శి నివేదిక

(1వ పేజీ తరువాయి)

పత్రికా రంగం.

పాత్రికేయుల సంఘం

1950 లో సుప్రసిద్ధ పత్రికారచయిత శ్రీ ఎస్. సదానందగారు నాయకత్వాన ఏర్పడిన అఖిల భారత పాత్రికేయుల సమాఖ్య పాత్రికేయుల హక్కులను సాధించటంలో ప్రముఖ పాత్రను నిర్వహించింది. ప్రెస్సు కమిషన్ నియామకం, పాత్రికేయుల వేతన నిర్ణయానుగుణం ఏర్పాటు, అతర్జాతీయ పత్రికాధిపతుల సమావేశం కోట్ కిక్కిటం, ఆ కోట్లతీర్పు, అనంతరం కేంద్రప్రభుత్వం జారీచేసిన ఆర్డినెన్సు మున్నగు విషయాలను శ్రీ కాళేశ్వరరావుగారు తమ ప్రసంగంలో వివరంగా పేర్కొన్నారు.

మెడికల్ బిల్లులు, బార్ బిల్లులాంటి చాటిపరలేని, ప్రెస్సు బిల్లులు అనే దానిని శాశ్వతి ప్రాతిపదికపై ఏర్పాటు చేయవలసిన అవసరం ఎంతైనదని ఆయన వక్కాణించారు.

శ్రీ ఎమ్. చలపతిరావుగారు సూచించినట్లు, యావద్భారతంలోని పాత్రికేయులంతా ఒక అఖిలభారత ట్రేడ్ యూనియన్‌గా సుసంఘటితం కావాలని నేనుకూడా గట్టిగా అభిప్రాయపడుతున్నానని చెప్పుతూ స్పీకర్ శ్రీ కాళేశ్వరరావుగారు తన ప్రసంగం ముగించారు.

సర్వసభ్య సమావేశం

నేటి ఉదయం శ్రీ టి. పి. చక్రవర్తి అధ్యక్షతక్రింద ఆంధ్రప్రదేశ్ పాత్రికేయులసంఘ సర్వసభ్యసమావేశం దిగ్విజ్ఞానసమాజంలో జరిగింది. శ్రీ చక్రవర్తి ఆ సమావేశంలో ప్రసంగిస్తూ పాత్రికేయులంతా సంఘంలో సభ్యులుగా చేరి సంఘాన్ని బలపర్చుకోవలసిన అవసరాన్ని గురించి చెప్పారు

తర్వాత ప్రధాన కార్యదర్శి శ్రీ గుడ్డపల్లేటి రామారావుగారు ప్రదేశ పెట్టిన కార్యదర్శి నివేదికను సభవారు ఆమోదించారు

సదస్సులు

మహాసభ జయప్రదం కావాలని కోరుతూ మహారాష్ట్ర ప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టుల మహాసభ కార్యదర్శి శ్రీ గోఖలే, ఆంధ్రమంత్రి శ్రీ అనగాని భగవంతరావు, పార్లమెంటు స్పీకర్ శ్రీ మావడభూషి అనంతశయనం అయ్యంగార్, శాసనమండలి అధ్యక్షులు శ్రీ మాడపాటి హనుమంతరావు, కంపెనీల విచారణసంఘం అధ్యక్షులు శ్రీ తెన్నేటి విశ్వనాథం, మధ్యప్రదేశ్ మాజీ గవర్నరు శ్రీ భోగరాజు పట్టాభి సీతారామయ్య ప్రభృతులు శుభాకాంక్షలు పంపారు. ప్రత్యేక ఆహ్వానంపై శాసనసభ్యులు శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్యగారు సమావేశంలో పాల్గొన్నారు.

కార్యదర్శి నివేదిక

ఆంధ్రప్రదేశ్ పత్రికారచయితల సంఘ ప్రధాన కార్యదర్శి శ్రీ జి. రామారావుగారు నేడిక్కడ మరుగుతున్న తృతీయ పాత్రికేయుల మహాసభకు వ్రాసిన నివేదిక సమర్పించారు.

అందులో ఇలా ఉంది:

"గత సంవత్సరం పత్రికారచయితల సమస్యలన్నిటినీ, వేతనాలతోసహా నిర్ణయాలను అమలు జరిపించుకోవడమనే సమస్యలు మన సంఘాన్ని ఎదుర్కొన్నాయి. హైదరాబాద్, సికింద్రాబాద్ నగరాల్లో సంపాదకవర్గ సభ్యులకు పనిగంటల నిర్ణయం అన్న ప్రశ్నలన్నీ కన్పించినా, ప్రభుత్వపక్షాలు మాత్రం పాత్రికేయులు అమలుజరపలేదు. దానితోపాటుగా జీతాలు, 4 మాసాలపాటు జీతాన్ని అదనపు పనిగంటలకు కొత్త రూపంలో నష్టపరిహారం యివ్వబడింది ఇకా కొన్ని పత్రికలు ప్రభుత్వ రీడర్లకు చట్టాన్ని వర్తింపజేయలేదు. అట్టి వారిపై ప్రభుత్వం చర్యతీసుకోవడం అవసరం

జీతాలబోర్డు నిర్ణయాలను అమలు జరపవలసినదిగా కోరుతూ మన ముఖ్యమంత్రిగారు, పత్రికా యజమానులకు, మంత్రులకు మెమొరాండం పంపాం. ఈ విషయంపై ఒక సంఘటనగా ఏర్పడవచ్చు. కాని చాలా పత్రికలయాజమానులు ఇందుకు విముఖంగా ఉన్నారు.

మన రాష్ట్రంలో ప్రెస్ మిలాపు, పీపుల్స్ వాయిస్, గోల్కొండ పత్రిక, విశాలాంధ్ర దినపత్రికలు పూర్తిగానో, అంతోనో తమ జీతాల నిర్ణయాలు అమలు పర్చాయి

1957 అక్టోబరు 14 వ తేదీన "జీతాలకు సంబంధించిన నిర్ణయాలను అమలు జరిపించుకొని "పోరాటం" ప్రారంభించాలి, నికింద్రాబాద్ నగరాల్లో సంపాదకవర్గ సభ్యులు, బహిరంగ సభ ఏర్పాటు చేస్తున్నాయి. ఇతరత్రా సంఘాలతో కలిసి మే దినోత్సవం కూడా జరుపబడింది.

"కార్యవర్గం జాలరుపాల్లో సమావేశమైంది హైదరాబాద్‌లోని స్టేట్స్ మన్ కార్యాలయ విశేషరి శ్రీ కె. టి. ఘన్‌శ్యాండేగారి బ్రదర్ చేసినదాని మీద మన సంఘం ఆందోళన చేసింది ఫలితంగా అందరిని తిరిగి ఉద్యోగంలోకి తీసుకున్నారు. కాకినాడలోని ఆంధ్రపత్రిక విశేషరి పి. రామమోహనరావుగారి బ్రదర్ విషయంలో కూడా యూనియన్ కృషి చేసింది. ఈ సమస్యను కోర్టుకి తీసుకుపోకుండా ప్రభుత్వాలవారు జాగు చేస్తున్నది.

హైదరాబాద్‌లోని "హిందీయేతర మిలాప్" యాజమాన్యం సంఘటిత పత్రికా రచయితలకు ఉద్యోగపత్రాలు నివ్వగా వాటిని తగుపర్చడానికి మన సంఘం చాలా కృషి చేసింది. ఈ సమస్య ఇంకా ఏమీ తేలలేదు.

ట్రేడ్ యూనియన్ చట్టంలో అనుభవంగల్గిన కార్మికులతో అవసరం కనుక శ్రీ అమలోక్‌రాం కన్వీనరుగా ఒక న్యాయ సలహాసంఘాన్ని ఏర్పరచాం కాని ఇండియన్ ఎస్సెస్ట్రెస్ వారు శ్రీ సోమయాజులుగారిని తొలగించడం న్యాయమేనని గుంటూరు లేబరుకోర్టు వారిచ్చిన తీర్పు పిడుగుపాటుగా కనిపించింది దీనిపై హైకోర్టులో రిట్ పిటిషను వేశాం

పత్రికాయజమానులు పాత్రికేయుల సంఘాల మూలాన్నే గుర్తించాలని చూస్తున్నట్లు కనిపిస్తోంది. మొదటి డెబ్బ సోమయాజులుగారి మీద పడింది. ఇటీవల హైకోర్టుతీర్పు ప్రధాన కార్యదర్శి శ్రీ గారికిశంకర్‌ను తొలగించారు. ఇప్పుడు ఆంధ్రాడి కేమన్‌లోవుంది.

యూనియన్ సభ్యత్వం 1958 ఏప్రిల్ నాటికి 88 ఇప్పుడు 95 అయింది. అనేక కేసుల్లో లేబరుకోర్టులచుట్టూ తిరగడంవల్ల యూనియన్ నిధి తరిగిపోతున్నది.

శాసనసభకు పాత్రికేయుడైన పెద్దిరెడ్డిని నామినేట్ చేసినందుకు, శాసనమండలికి పాత్రికేయులైన శ్రీ డి. వి. సుబ్బారావు, ఎన్. వెంకటరమణ న్యాయవాదులు ఎన్నికైనందుకు మన సంఘం సంతోషించింది. ప్రధాన కార్యదర్శి ప్రభుత్వం కార్మిక సలహాసంఘంలో సభ్యునిగా నియమించింది" అని కార్యదర్శి నివేదికలో తెలియజేశారు

తర్వాత ఆయన జమాఖర్చులను వివరించారు.

'కాంగ్రెసు, కమ్యూనిస్టు ప్రభుత్వాలకు తేడాలేదు'

శ్రీ మెహతా ఉవాచ

మద్రాసు, సెప్టెంబరు 14

కాంగ్రెసు, కమ్యూనిస్టు పార్టీలకు చెందిన ప్రభుత్వాలు ప్రజాస్వామ్యాన్ని, సోషలిజాన్ని కాపాడుతున్నాయనీ, అందువల్ల మాదపక్షమైన ప్రజాసోషలిస్టుపార్టీపై రెండు పార్టీల ప్రభుత్వాలకు వ్యతిరేకంగా ప్రజాసమీకరణ చేయాలనీ, జాతీయ తమిళనాడు ప్రజాసోషలిస్టుపార్టీ మహాసభను ప్రారంభిస్తూ శ్రీ అశోక్ మెహతా అన్నారు.

ఆయన సమస్యను పరిష్కరించలేనందుకు ఉత్తర ప్రదేశ్ ప్రభుత్వాన్ని శ్రీ అశోక్ మెహతా విమర్శించారు. గుర్కా స్వతంత్రోద్యమం తరువాత కేరళ కమ్యూనిస్టు ప్రభుత్వంపై కూడా అన్ని అభియోగాలు ఆయన వేశారు కేరళలో ప్రజలకు భద్రతాభావం కొరవడిందనీ, ఆ పరిస్థితుల్లో ప్రజాస్వామ్య వాద లక్ష్యాలకు అనుకూలంగా సూర్యోదయం కలగటం లేదు అనుకూలంగా మహాసంక్షోభం వస్తున్నదనీ ఆయన ఆరోపించారు నిచ్చెన్నకిగా శక్తులు దేశంలో తిరిగి విస్తరిస్తున్నాయనీ, అందువల్ల సామ్యవాదం, సోషలిస్టు శక్తులు బలపడాలనీ ఆయన అన్నారు

ఈ సమావేశంలో కేరళ యు. ఎస్. పి. జాతీయుడు శ్రీ పట్టం తాను పిళ్ళై మాట్లాడుతూ, కేరళలో కమ్యూనిస్టు ప్రభుత్వ విధానాలు మారకపోతే కమ్యూనిస్టులు భారతదేశంలో తిరిగి విస్తరిస్తున్నారనీ, సోషలిస్టు శక్తులు బలపడాలనీ అన్నారు.

అణుశక్తి శాంతి ప్రయోజనాల సభ

జెనీవా, సెప్టెంబరు 13

వ్యవస్థాపక సమితి అధ్యక్షుడు అణుశక్తి శాంతియోగ్య ప్రయోజనాలకోసం చేసిన పరిశోధనలు చర్చించటానికి సమావేశమైంది. మొత్తం 69 దేశాలనుంచి వచ్చిన అయిదువేలమంది శాస్త్రజ్ఞులు ఈ మహాసభలో పాల్గొన్నారు.

అణుశక్తి మహోద్భుత మర్మాలను ఛేదించడానికి శాస్త్రజ్ఞులింకా అవిశ్రాంతంగా పరిశ్రమించాలని ఆ మహాసభలో నిర్ణయించారు.

మహాసభకు అధ్యక్షత వహించిన ఫ్రెంచి శాస్త్రజ్ఞుడు ఫ్రాన్సిస్ పెర్రిన్ ఈ సందర్భంలో ప్రసంగిస్తూ, ఇలాంటి మహాసభలు 1962 లో మరొకటి జరుపుదామన్నారు. మొదటి మహాసభ 1955 లో జరిగింది.

ఈ మధ్యకాలంలో అంతర్జాతీయ సహకారానికి పథకం ఏదీ తయారు కాలేదు.

కాగా అంతర్జాతీయ సహకారానికి అనుకూలమైన కొన్ని నిబంధనలను రాజకీయపక్షాలు తయారు చేయగలవని వారు ఆశాభావం వెలిబుచ్చారు.

ప్రభుత్వాలు ఇలాంటి ఏర్పాట్లు చేయకపోయినప్పటికీ, శాస్త్రజ్ఞులు ఒకరోజంతా మహాకార్యానికి వెళ్ళడంద్వారా, గ్రంథ ప్రచురణ ద్వారా ఇలాంటి సహకారాన్ని సాధించగలరనే ఆశాభావాన్ని కూడా వ్యక్తంచేశారు.

ఈ రెండు వారాలలోను 220 మంది శాస్త్రజ్ఞులు తయారుచేసిన వ్యాసాలను మహాసభలో చదివారు ఇందులో చాలా వ్యాసాల అంశాలను రహస్యంగా వుంచారు. కొన్నిత్వరలో ప్రచురితం కావచ్చును

ఈ మహాసభ మరీ పెద్దదిగా వుందని కొందరు అన్నారు కాని అన్ని ప్రధాన దేశాల ప్రతినిధిత్వర్గ సమావేశాలు జరిగినందుకు దీనికి కారణం వెలిబుచ్చారు.

ప్రపంచంలోవున్న సహజఇంధనం నిలవలు ఇక 50-1000 సంవత్సరాలలో బిట్టిపోతాయి. అదీకాక క్షీణశతాబ్దాలలోనే ప్రపంచ జనాభా వేగంతో పెరుగుతున్నది అందువల్ల ప్రత్యామ్నాయ ఇంధన మార్గాన్వేషణ శాస్త్రజ్ఞులకు తప్పనిసరి అయింది

అణుశక్తి విద్యుత్కేంద్రాల నిర్మాణంలో సాధించిన అభ్యుదయాన్ని గురించి చాలామంది శాస్త్రజ్ఞులు వ్యాసాలు చదివారు

అణుశక్తి అగ్రరాజ్యత్రయం అయిన రష్యా, అమెరికా, బ్రిటన్ల

భూసంస్కరణలపై ఆందోళన :

నర్సరావుపేటతాలూకాలో రైతుకూలీ యాత్ర: 36 గ్రామాలలో ముమ్మరమవుతున్న ప్రచారం

నరసారావుపేట, సెప్టెంబరు 13

నరసారావుపేట తాలూకాలో రైతుకూలీ యాత్రాదళం రైతుకూలీ సంఘాల ఆధ్వర్యాన ఈనెల 5 నుండి 10 తేదీ వరకు 36 గ్రామాలలో సంస్కరణలపై ప్రచారం సాగించింది. ప్రతిగ్రామంలోను ఘనంగా బహిరంగసభలు జరిపింది.

చిలకలూరిపేటలో తాలూకా వ్యవసాయకూలీ సంఘ కార్యదర్శి శ్రీ బత్తుల మాసిలన్యగారి అధ్యక్షతన ఈనెల 5 న జరిగిన బహిరంగ సభతో యాత్రా కార్యక్రమం ప్రారంభమయింది. జిల్లా రైతు సంఘాధ్యక్షులు శ్రీ మాదాల నారాయణస్వామిగారు రైతుకూలీయాత్రను ప్రారంభోత్సవం చేశారు. వారు తమ ఉపన్యాసంలో జాతీయ పునర్నిర్మాణానికి, పారిశ్రామికాభివృద్ధికి, అధికారవికేంద్రీకరణకి, సాంఘిక న్యాయం కల్గించటానికి భూసంస్కరణలఆవశ్యకతను వివరించారు.

తరువాత శ్రీ పెరవలి శ్రీరాములుగారు మాట్లాడారు. కుటుంబానికి రు 3,600/- నికరాదాయం వచ్చే భూమిని నికరపరిమితిగా నిర్ణయించాలనే తీర్మానం సభలో ఏకగ్రీవంగా ఆమోదించబడింది.

యాత్రాదళం 6 వ తేదీ ఉదయం చిలకలూరిపేట నుండి గణపవరం వెళ్ళింది. గ్రామస్థులు ఎర్రజండాలతో పూరి బయటకు వచ్చి స్వాగతం యిచ్చారు అందరూ కలసి గ్రామంలో పూరేగింపు జరిపి పల్లెలో యాత్రాదళం వుద్దేశ్యాలను గురించి బహిరంగసభ జరిపారు తరువాత దళం వేలూరు వెళ్ళింది. అక్కడ పూరేగింపు జరిపి మధ్యాహ్నం భోజనాలు ముగించుకుని మాచెర్ల పాలెంలో పూరేగింపు బహిరంగసభ జరిపారు. దళం దండమూడి, గొట్టిపాడు, గోరంట్ల వారి పాలెం గ్రామాలలో ప్రచారం చేస్తూ రాత్రికి పసుమర్రు వెళ్ళింది.

పసుమర్రు గ్రామస్థులు బహిరంగ సభకు ఎక్కువ ఏర్పాట్లు చేసినప్పటికీ వర్షాలు కురవటం మరియు పుర్వం పూరేగింపు మాత్రం జరిగింది.

యాత్రాదళం 7 వ తేదీ ఉదయం పసుమర్రునుండి గుండవరిపాలెం, అనంతవరం, మంచికలపూడి మీదుగా మధ్యాహ్నానికి నల్లచెరువు చేరింది. అక్కడ వారికి పూలదండలు వేసి ఆహ్వానించి పూరేగింపు జరిపి బహిరంగసభ జరిపారు. తర్వాత నిన్నకరంలో పూరేగింపు జరిపి బహిరంగసభ జరిపారు. సాయంత్రానికి పూనూరు గ్రామంలోని యువకులు 200 మంది జండా పూరేగింపుతో స్వాగతం యిచ్చారు. గ్రామమంతా పూరేగింపు జరిపిన తర్వాత బహిరంగసభ జరిపారు తాలూకా కమ్యూనిస్టుపార్టీ కార్యదర్శి శ్రీ కొండ్రగుంట వెంకటేశ్వర్లుగారు అధ్యక్షత వహించారు. 8 వ తేదీ ఉదయం నరసరావుపేట బయల్దేరి వెళ్ళింది. గ్రామ యువకులు, కూలీలు తమ్మెట్టతోస్వాగతం ఇచ్చారు. పూరేగింపు తర్వాత బహిరంగసభ జరిగింది. అక్కడనుండి కొణిజెడర్ల మీదుగా నరసాపాలెం వెళ్ళింది. అక్కడ పూరేగింపు జరిపి మధ్యాహ్నం భోజనాలు ముగించుకుని మాచెర్ల పాలెంలో పూరేగింపు బహిరంగసభ జరిపారు.

9 వ తేదీ ఉదయం యాత్రాదళం యడవల్లి, కట్టుబడివారిపాలెం మీదుగా మధ్యాహ్నానికి కమ్మవారిపాలెం వెళ్ళి అక్కడ పూరేగింపు జరిపి గోవిందపురం, కోమటిపేనివారిపాలెంమీదుగా నరసాపాలెం చేరారు. ఆ రాత్రికి పండుగుంపాలెంలో పూరేగింపు బహిరంగసభ జరిగింది.

యాత్రాదళం 10 వ తేదీన రాజుపాలెం, బుర్కాపురం, చందవరం, సాతులూరు మీదుగా మధ్యాహ్నానికి పోడపాడు, తర్వాత పెద్దరెడ్డిపాలెం, మొలకలూరు, నిడమర్రు పాలెం మీదుగా తాలూకా కేంద్రం నర్సరావుపేటకు చేరారు. నర్సరావుపేట మున్సిపల్ కార్మికుల తన్నెటతో దళానికి స్వాగతం యిచ్చారు. పట్టణంలో పెద్ద పూరేగింపు జరిగింది. "కుటుంబానికి 3,600 నికరాదాయం వచ్చేభూమిని నికరపరిమితిగా నిర్ణయించాలి" మొదలైన నినాదాలు పట్టణంలో మారుమ్రోగాయి. పూరేగింపు అనంతరం నెహ్రూ చౌకులో బహిరంగసభ జరిగింది. రైతు పెద్ద శ్రీ సోమేపల్లి రాఘవయ్యగారు (కొండపాడు) అధ్యక్షత వహించారు. శ్రీ పెరవలి శ్రీరాములు శ్రీ మాదాల నారాయణస్వామి వుపన్యసించారు. 3,600 నికరాదాయంగల భూమిని నికరపరిమితిగా నిర్ణయించాలనీ రైతులపై విధించిన అదనపు పన్నులు రద్దుచేయాలనీ, భూస్థానకమిటీ యొక్క సలహాప్రకారం నాగార్జున సాగర్ నిర్మించాలనీ, సభలో ప్రవేశపెట్టిన తీర్మానాలు ఏకగ్రీవంగా ఆమోదించబడ్డాయి. ఈ బహిరంగ సభతో యాత్రాదళం కార్యక్రమం పూర్తి అయింది.

యాత్రాదళం 25 మందితో ప్రారంభమైంది. క్రమేపీ 40 మంది వరకు పెరిగారు పాల్గొన్నారు పాదయాత్రలో, యితర వత్తిడి పనులు ఉన్నప్పటికి దళసభ్యులు పట్టుదలగా కార్యక్రమంలో పాల్గొన్నారు.

భూ సంస్కరణ బిల్లులో చేయాల్సిన మార్పులనుగురించి వున్న మహాపద్దూద అన్నిగ్రామాలలోనూ సంతకాలు సేకరించారు.

తాడంకి

కృష్ణాజిల్లా బీరవల్లి బ్లాకు తాడంకిలో ప్రాథమిక పాఠశాల భవనము నకు, పిల్లలపార్కుకు, ఆటల పరికరాలకు శనివారం ప్రారంభోత్సవం జరిగింది.

మంగళగిరిలో రాజకీయ అధ్యయన తరగతులు

మంగళగిరి, సెప్టెంబరు 10

మంగళగిరి పట్టణ కమ్యూనిస్టు కమిటీవారు, స్థానిక అధ్యయన తరగతులలో ఈవారం శ్రీ మద్దూరి చంద్రశేఖరరావుగారు ఉపన్యసించారు. ప్రతివారం 200 మంది పాల్గొంటున్నారు. ఖర్చుల నిమిత్తం రసీదు పుస్తకాలు పంపిణీ చేసి అందులో ప్రతిరోజుకు కొంత చందా వసూలు చేస్తున్నారు.

మంగళగిరి పట్టణ, జిల్లా కమ్యూనిస్టు కమిటీ సూచనల మేరకు కార్యాలయాన్ని శ్రీ మద్దూరి చంద్రశేఖరరావుగారు బుధవారం ప్రారంభించారు. కార్యాలయంపై జండా ప్రతిష్ఠాపన జరుపుతూ, వందనంతర్వారాల గ్రామికవర్గ పుర్వయాని నీడంగా ప్రతిదినం బహిరంగ సభలు జరుపుతారని పేర్కొన్నారు.

సాయంత్రం 6 గంటలకు పట్టణ ప్రముఖుల యిళ్లలో సమావేశం జరిగింది. శ్రీ మద్రంగారు పరిస్థితి, దేశంలోని ఆహారసమస్య మొదలైనవాటిపై ప్రసంగించారు.

దామరమడుగు కమ్యూనిస్టుశాఖ సభ

దామరమడుగు, సెప్టెంబరు 10

నెల్లూరు జిల్లా దామరమడుగు గ్రామ కమ్యూనిస్టు మహాసభ ఈనెల 7 వ తేదీన శ్రీ మేనేని వీరభద్రరామిరెడ్డిగారి అధ్యక్షతన జరిగింది. తాలూకా మహాసభకు అర్హులు ప్రతినిధులను ఎన్నుకున్నారు.

వెనరా ఇండస్ట్రియల్ బ్యాంకు ఉద్యోగుల సభ

బెంగుళూరు, సెప్టెంబరు 12

వెనరా ఇండస్ట్రియల్ బ్యాంకు ఉద్యోగుల వార్షిక మహాసభ బెంగుళూరులో ఇటీవల విజయప్రదంగా జరిగింది. పలు రాష్ట్రాలనుండి ప్రతినిధులు హాజరయ్యారు.

పెండ్లి కానుక

కలిదిండి, సెప్టెంబరు 10

కైకలూరు తాలూకా కలిదిండి కాపురస్తులు శ్రీ చిట్టూరి వెంకట తిరుపతిరావు, ఫణిమవరం తాలూకా పుప్పలూరు గ్రామవాస్తవ్యురాలు శ్రీమతి రత్నమణిగార్ల వివాహ సందర్భంలో కమ్యూనిస్టు పార్టీకు రు 20/-లు విరాళ మిచ్చారు.

జగ్గాపురంలో

నరసరావుపేట తాలూకా జగ్గాపురం వాస్తవ్యులు శ్రీ అన్నం శ్రీ రంగనాయకులుగారు వారి వివాహ సందర్భంలో తాలూకా కమ్యూనిస్టు కమిటీకి అయిదు రూపాయలు ఇచ్చారు.

గ్రామీణ ధరల సూచీ సంఖ్య

హైద్రాబాద్, సెప్టెంబరు 11

గ్రామీణ ప్రాంతంలో 1958 జూలై నెలలో సగటు ధరల సూచీ సంఖ్యలు ఈ విధంగా ఉన్నాయి.

	1958 జూన్	1958 జూలై
తెట్టంగి	550	565
అదిలాబాదు	469	488
అలంపూరు	429	482
మాధవరం	505	5 9

రాపూరు

కృష్ణాజిల్లా రాపూరు బోయ్స్ హైస్కూలు విద్యార్థి ఫెడరేషన్ జనరల్ బాడీ సమావేశం స్కూలు లీడరు శ్రీ కె. రమేష్ బాబు అధ్యక్షతన 12 వ తేదీన జరిగింది. జిల్లా కార్యదర్శి శ్రీ కొల్లి నాగేశ్వరరావుగారు ప్రసంగించారు.

సభలు సమావేశాలు

విశాఖజిల్లా పోడవరం తాలూకా ప్రథమ కమ్యూనిస్టు మహాసభ సెప్టెంబరు 27, 28 తేదీలలో పోడవరంలోని హైస్కూలులో జరుగుతుంది. 28 వ తేదీన బహిరంగ సభ వుంటుంది.

తెనాలి తాలూకా కమ్యూనిస్టు కమిటీ ఆధ్వర్యాన సమావేశం 17 వ తేదీ మధ్యాహ్నం 12 గంటలకు తెనాలిలో జరుగుతుంది. సభ్యులంతా తప్పక హాజరుకావాలని జిల్లా కమ్యూనిస్టు కమిటీ కార్యదర్శి ప్రకటించారు.

ఇంగేమన్ బోర్డులో రైతు సంఘానికి ప్రాతినిధ్యం

రైతు నాయకుని విజ్ఞప్తి

గుంటూరు, సెప్టెంబరు 12

ఇంగేమన్ బోర్డులో జిల్లా రైతు సంఘానికి ప్రాతినిధ్యం యివ్వాలని పత్తిపరిశోధన పథకం రైతు నాయకులు శ్రీ అన్నే వెంకటేశ్వరరావుగారు యిచ్చిన పిలుపు తాలూకా కార్యకర్తల సంఘ సర్వసభ్య సమావేశంలో ఈనెల 6 వ తేదీన మాట్లాడుతూ విజ్ఞప్తి చేశారు. 38 గ్రామాలనుండి తమ ప్రతినిధులు పాల్గొన్న యీసమావేశంలో శ్రీ కొత్తి రామమూర్తిగారు అధ్యక్షత వహించారు.

శ్రీ అన్నే వెంకటేశ్వరరావుగారు రైతుసంఘ చరిత్రను వివరిస్తూ జిల్లా రైతుసంఘం గత పది సంవత్సరాలలో విధంగా పనిచేసింది, వారు ప్రధానమైన అభివృద్ధికి ఏవిధంగా తోడ్పడ్డదీ వివరించారు. జిల్లా యింగేమన్ బోర్డులో ఇటువంటి ప్రజాప్రాతినిధ్యం కల సంఘానికి స్థానం యివ్వవలసిందిగా ప్రభుత్వ విభాగాన్ని విమర్శించారు. ప్రజల సహకారాన్ని యిది తిరస్కరించడమే కాగలదన్నారు. వంటనే బోర్డులో సంఘానికి ప్రాతినిధ్యం యివ్వాలని విజ్ఞప్తి చేశారు.

తరువాత శ్రీ యిందుకూరి సుబ్బరాజుగారు రైతు సంఘ కార్యక్రమాన్ని వివరించారు.

జిల్లా వ్యవసాయ కూలీ సంఘం కార్యదర్శి శ్రీ సోమేపల్లి రాజు మాట్లాడుతూ రైతుకూలీల ఐక్యంగా పోరాడి జయించాలన్నారు.

ఫిరంగిపురం తాలూకాలో రైతాంగ సమస్యల గురించి శ్రీ గొట్టుముక్కల వెంకట్రావురాజుగారు మాట్లాడుతూ నోనరి గొట్టుపాడు ఫారెస్టు భూమి సమస్యను తెలియజేశారు. ఇక్కడ ఫారెస్టు భూమి 5 వేల ఎకరాలున్నదనీ చాల సారవంతమైన భూమి అనీ దీనిని ఆధారం చేసుకొని ఎనిమిది గ్రామాలున్నాయనీ ఈ భూమిని రాజకీయ బాధితులకుగాక యిక్కడ ఉన్న పేదలకు యివ్వాలనీ అన్నారు.

దత్తనపూడి గ్రామంలోని బంజరు భూములను కూడా ఆగ్రామస్తులకే పట్టాలు ఇవ్వాలని అన్నారు.

భూమిలేని పేదలకు భూమి యిచ్చే విధంగా భూసంస్కరణల బిల్లును సవరించాలని తీర్మానించారు. అధికపన్నులను నిరసిస్తూ, మరో తీర్మానం చేశారు.

తాలూకా రైతు సంఘాధ్యక్షులుగా శ్రీ యార్లగడ్డి పోలిశెట్టి, ఉపాధ్యక్షులుగా శ్రీ కొట్టి సుబ్బారావు, కొత్తపల్లి సుబ్బారాజు, కార్యదర్శి శ్రీ గొట్టుముక్కల వెంకట్రావు రాజు, సహాయ కార్యదర్శిగా శ్రీ కొత్తి శ్రీరామమూర్తి, కార్యవర్గసభ్యులుగా శ్రీయుతులు పెన్మెత్స చలపతిరాజు, బోడపాటి నాయుడు, చుద్దాలి సూర్యనారాయణ, సన్నసోమయ్య, పాంబు మూర్తి, కోలాచారాయణ, పి సుబ్బరాజు, అల్లం సత్యనారాయణ, కొటికలపూడి సూర్యన్న, లక్ష్మణరాజు, భూపతిరాజు సత్యనారాయణరాజు, కొల్లి వెంకటరత్నంగార్లను ఎన్నుకున్నారు.

వణుగూరులో కమ్యూనిస్టుపార్టీశాఖ సభ

వణుగూరు, సెప్టెంబరు 11

విజయవాడతాలూకా వణుగూరు గ్రామ కమ్యూనిస్టుపార్టీశాఖా మహాసభ ఈనెల 10 వ తారీఖున వణుగూరు గ్రామంలో మన్నే వెంకటరత్నంగారి అధ్యక్షతన జరిగింది. ప్రస్తుత జాతీయ అంతర్జాతీయ పరిస్థితులపైన అమృతసర్ మహాసభ తీర్మానాలపైన శ్రీ అన్నే వెంకటరావుగారు రిపోర్టు యిచ్చారు. గ్రామపార్టీ రిపోర్టును శ్రీ మన్నే వెంకటరత్నం యిచ్చినారు. తరువాత పైన్కిపోర్టులను మహాసభ ఏకగ్రీవముగా ఆమోదించింది. తాలూకాపార్టీ మహాసభకు ప్రతినిధులను ఎన్నుకొన్నారు. గ్రామపార్టీ శాఖా కార్యదర్శి సుబ్బయ్యగారి కార్యదర్శిగా సుబ్బారావును ఎన్నుకొన్నారు.

బ్రహ్మకపూడి

తూర్పు గోదావరిజిల్లా పుష్కలేటి మండల జాతీయ విశాల కేంద్రంలోని ఇసుకపూడిలో నూతన పాఠశాల భవనానికి ఈనెల 8 వ తేదీ ప్రారంభోత్సవం జరిగింది.

పంతరాయి కాగనిలో ప్రమాదం

గిద్దలూరు, సెప్టెంబరు 10

నెల్లూరుజిల్లా గిద్దలూరు గ్రామంలోని పంతరాయి కాగనిలో ఈనెల 9 వ తేదీ పురుషులు ప్రమాదం జరిగి నిప్పులు క్రిక్కప్పయ్యకు బ్యాంకు తగిలి రెండు కన్నుపోయాయి. చెయ్యి తీసి వ్యవసాయానికి పట్టండి. కర్రలు పెంచుకొన్నారు చదమచెయ్యి, కుడి కన్నుకు బలమైన బ్యాంకు తగిలి ప్రమాదస్థితిలోయున్నాడు. ఓనరు మస్తానయ్యకుకూడా బెబ్బలుతగిలినవి. మేనేజ్మెంటు అజాగ్రత్తవలన యీ ప్రమాదం యేర్పడినది.

ఇకముందు యీలాంటి ప్రమాదం జరగకుండా రూల్ ట్రైనింగ్ యివ్వవలసిందిగా కార్మికులు యాజమాన్యానికి విజ్ఞప్తి చేస్తున్నారు.

పుట్టూరు తాలూకాలో 6 నెలలనుండి జీతములు రాని ఉపాధ్యాయులు

[illegible], సెప్టెంబరు 9

పుట్టూరు తాలూకాలో పనిచేయుచుండు పంచాయితీ పాఠశాలల ఉపాధ్యాయులకు 1958-59 సంవత్సరం జీతం గ్రాంటు ఇంకా మంజూరు కాలేదు. అందువలన వారికు ఉపాధ్యాయులు 1958 మార్చి నుండి తమ జీతములు అందక అప్పులపాలై తీవ్రమైన జీతములేక పస్తులు పడుతున్నారు.

సూపర్క్కి

గుంటూరు తాలూకా నూతక్కి గ్రామంలో విశ్వవిద్యాలయ మంగళగిరి ఎస్టేట్ డెవలెప్‌మెంట్ ఆఫీసరు శ్రీ త్రిలోకేశ్ గారు గ్రామారంభోత్సవం జరిపారు.

వాస్సాలో అమెరికా రాయబారి జాన్ గీమ్ బైవా రాయబారితో సంబంధాలు పెంచుకుంటున్నారు.

శ్రీలపట్లు గౌరవం పేదలపట్లు సహృదయం

యువకులు అలవర్చుకోవలసిన సద్గుణాలివేనని కడప యువజన మహాసభలో శ్రీ వావిలాలఉద్బోధ

కడప, సెప్టెంబరు 13

తల్లిదండ్రులవలెనే దేశప్రజలను ప్రేమించటం, కష్టాలలో నున్నవారిని సహృదయంతో ఆదుకోవడం, సమాజంలో స్త్రీలను గౌరవంగా చూడటం — ఈ సద్గుణాలను దేశప్రజలంతా అలవర్చుకోవాలని శ్రీవావిలాల గోపాలకృష్ణయ్యగారు ఉద్బోధించారు.

కడప పట్టణ యువజన మహాసభ ఈనెల 7 వ తేదీ కడప రామకృష్ణ సమాజంలో శ్రీ ఆర్. రామచంద్రారెడ్డిగారి అధ్యక్షతన జరిగింది. సభకు అన్ని పార్టీలకు చెందినవారు యే పార్టీకి సంబంధంలేని మేధావులు, విద్యార్థులు యితర వృత్తులవారు కలిసి 150 మంది ప్రతినిధులు హాజరయ్యారు. అధ్యక్షులు శ్రీరామచంద్రారెడ్డిగారు ప్రతినిధులకు, హాజరయిన పెద్దలకు స్వాగతంచెప్పి యువకులు ఏర్పడ్డ నిస్వార్థత పోరాట్టానికి సేవ వైపు మరల్చుటకే ఈ సంఘాన్ని స్థాపించామనీ, రాజకీయాలకు, రాజకీయ పార్టీలకు ఈ సంఘం అతీతంగా వుంటూ పట్టణసేవ చేస్తుందనీ, అందరూ ఆదరించి ఆశీర్వదించాలనీ ఉపన్యసించారు.

స్థానిక ట్యుటోరియల్ కాలేజీ ప్రిన్సిపాల్ శ్రీ వి. యస్. శాస్త్రిగారు సభను ప్రారంభిస్తూ యిలా ఉపన్యసించారు : యువకులే దేశానికి వెన్నెముకలనీ యువకు లందరూ యువజన సంఘాలలో సమీకృతులై పట్టణ సౌకర్యాలకు, దేశసౌభాగ్యానికి తోడ్పడాలనీ అన్నారు.

సుప్రసిద్ధకవి శ్రీ పుట్టపర్తి నారాయణాచార్యులు, న్యాయవాదులు శ్రీ జి. పి. నరసింహారావు, యస్. సి. గంగిరెడ్డిగార్లు, పెద్దపసుపుల యువజనసంఘంనుండి సోహాద్ద ప్రతినిధిగా వచ్చిన శ్రీ మద్దులేటి రెడ్డిగార్లు సంఘాన్ని ఆశీర్వదిస్తూ సంఘ కర్తవ్యాలను వివరించారు.

యువజనసంఘాన్ని ఆశీర్వదిస్తూ భారతి సంపాదకులు డాక్టరు సర్వేపల్లి రాధాకృష్ణన్‌గారు పంపిన సందేశం చదివారు.

తరువాత శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్యగారు తల్లిదండ్రులను ప్రేమించాలని, కష్టాలలో నున్నవారిని సహృదయంతో ఆదుకోవాలనీ మనుష్యులను నాగరికులనే ఆత్మవిశ్వాసం, సమాజంలో స్త్రీలనుగౌరవంగా చూడడం, యీసద్గుణాలను అలవరచుకొని దేశభక్తులుగా జీవించి సంఘసేవ చేయాలని ఉద్ఘాటించారు.

ఆహ్వానసంఘం కమిటీ కార్యదర్శి శ్రీ ఎ. కొండయ్యగారు నివేదికనూ చదివి, తీర్మానాలను ప్రవేశపెట్టగా చర్చల అనంతరం ఆమోదింపబడినవి. ఎన్నికల్లో ఈ క్రిందివారు ఏకగ్రీవంగా కార్యవర్గానికి ఎన్నుకోబడినారు :

అధ్యక్షులు శ్రీ ఆర్. రామచంద్రారెడ్డి, ఉపాధ్యక్షులు శ్రీ వి. ఆర్. గోపాలకృష్ణ, ఆర్. రామగోపాలరెడ్డి, ప్రధాన కార్యదర్శి శ్రీ ఎ. కొండయ్య, కార్యదర్శి శ్రీ యస్. మదార్‌సాహెబ్ 16 మంది కార్యవర్గ సభ్యులను ఎన్నుకొన్నారు తరువాత క్రింది తీర్మానాలు ఆమోదించారు.

తీర్మానాలు

కడప పట్టణాభివృద్ధికై మునిసిపల్ కౌన్సిల్‌కు యీ క్రింది సూచనలు చేస్తూ, పట్టణాభివృద్ధికి మునిసిపాలిటీ తీసుకొనే అన్ని చర్యలకు ఈసంఘం శక్తివంచన లేకుండా సహకరిస్తుందని తీర్మానించారు.

గాంధీనగర్, నబీజ్, అల్లాసుపేట, మాదంపేట టవున్ సంటర్లలో పబ్లిక్ మందిరాలను ఏర్పరచాలి. అనువైన ప్రదేశాలలో వ్యాయామశాలను నిర్మించాలి. మునిసిపల్ గ్రౌండునందు స్టేడియం నిర్మించాలి. మాత్రమ విద్యార్థులకు దొడ్డను నిర్మించాలి ప్రజలు మలేరియాను గురికాకుండా, దోమల నివారణకు యిలోధిక చర్యలు తీసుకోవాలి. పిల్లల పార్కులను నిర్మించాలి. మలేరియా నివారణకు, దోమల వుత్పత్తి నివారణకు పట్టణంలో డి. డి. టి. చల్లుటకు యువజనసంఘ సభ్యులలో ఏర్పడే స్వచ్ఛంధ సేవకులు దిశానికి డి. డి. టి. యితర పరికరాలు మున్సిపాలిటీ సరఫరా చేయాలి.

సాయంకాలము బస్టాండులో శ్రీ ఆర్. రామచంద్రారెడ్డిగారి అధ్యక్షతన బహిరంగసభ జరిగింది. అధ్యక్షులు సంఘ తీర్మానాలను, ఆశయాలను వివరించారు.

"దేశానికి రాజకీయ స్వాతంత్ర్యం వచ్చినది, సంతోషించేదే. కాని సామాన్యప్రజలలో మరీ ముఖ్యంగా యువకులలో ఆశించిన, ఆశించినట్టి క్రమబద్ధతున్నది. చేతికందిన రాజకీయ స్వాతంత్ర్యద్వారా యేదో కొంతజరిగింది. కాదనను. కాని విద్యారంగంలో, వ్యవసాయ రంగంలో పాదించిన అభివృద్ధి సమితిలో సామాన్యులకు అర్థంకాదు. పేదవారికి చదివే అవకాశాలు లేవు. చదివిన మధ్య తరగతివారికి ఉద్యోగాలులేవు. డబ్బున్నవారు చదవకుండా డొనేషన్లు కాలరు. ఉద్యోగాలుకూడా వారికి రిజర్వు శ్రీ వెంకట్రావుగారు ప్రవేశపెట్టిన భూకమతాల బిల్లువలన ఉన్నవారి భూమిపోగా, లేనివారికి భూమిరాదు. ఈ స్థితిలో యువకుల కర్తవ్యం చాలా వుంది. స్వాతంత్ర్యంకొరకు పోరాడిన జాతీయోద్యమ - పట్టుదల - త్యాగ సంస్కారాలతో యువకులు కదం త్రొక్కుతూ ముందుకు రావాలి. అని శ్రీ వావిలాల ప్రసంగించారు.

కావలి - కనుపూరు కాల్వపై ఆందోళన

నెల్లూరు, సెప్టెంబరు 13

నెల్లూరుజిల్లా కావలి తాలూకా గ్రామాలకు కనుపూరు కాల్వనుండి నీటిని విడుదల చేయవలసిందిగా పత్రికలవారు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేయవలసిందిగా నీటిపారుదల శాఖ ఉద్యమము చేపట్టవలసిందిగా కోరుతున్నారు.

పెంచలకిపురి బాడికి గ్రామములో స్థానిక కమ్యూనిస్టు శాఖ కార్యదర్శి శ్రీ మతి మాగాల పెంచలమ్మగారు, శ్రీ డి. రమణయ్యగారు, విద్యార్థులు ఒక దళముగా గ్రామములో ఇల్లిల్లూతిరిగి మహాజనులకు 648 విశాలాంధ్ర పత్రికలు సేకరించారు. యీ పత్రికలు పురుషులు, స్త్రీలు, కార్మికులు, అక్షరాస్యులు చదువుతున్నారు. ఈ పత్రికలు చదువుకొనుటకు ప్రజలు ఆసక్తి చూపుతూ ఉన్నారు.

వర్సపూర్ - వీలూరు ఎక్స్‌ప్రెస్ బస్సులు పీరవారంలో ఆగే ఏర్పాటు చేయించవలసిందిగా అధ్యక్షుడన్నాను.

ఇట్లు,
మద్దాల రాజారావు

సంగ్రహ వార్తలు

రేపల్లె

అప్పర్ కృష్ణా నిరసనగా రేపల్లెలోని వస్త్రములందరూ హర్తాల్ చేసారు.

* * *

పాతపట్టణదేవిపేట

విశాఖజిల్లా నర్సీపట్నంతాలూకా పాతపట్టణదేవిపేట గ్రామంలో ఈనెల 7 వ తేదీన పాఠశాల భవనానికి శంఖుస్థాపనోత్సవం జరిగింది.

శ్రీ భ్రమరాంబామల్లికార్జున వేదశాస్త్ర పాఠశాల, శ్రీశైలం.

వేదశాస్త్రములు చదువుకొను విద్యార్థులకు ఈ పాఠశాలలో ప్రాచీన పద్ధతిగాను, నవీన పరీక్షా విధానముగాను విద్య చెప్పబడును. సుప్రసిద్ధులైన పండితులు నియుక్తులైనారు.

సెప్టెంబరు 1 వ తేదీ మొదలు పాఠశాల ప్రారంభమైనది. విద్యార్థులకు ఉచిత భోజనవసతి కలదు. దరఖాస్తు ఈ దిగువ చిరునామాకు పంపుతూ వెంటనే తచ్చుటకు సంసిద్ధులై వుండవలయును. వేద విద్యార్థులకు భోజన వసతిగాక, వెలవారీ ఉపకార వారితోపాటు మున్నా యివ్వబడును.

వి. రాజగోపాలరాజు, బి. ఏ.
ఎగ్జిక్యూటివు ఆఫీసరు, శ్రీశైల దేవస్థానం, 2-9-58.

ప్రకటన

శ్రీమల్లికార్జునస్వామివార్ల దేవస్థానం, విజయవాడ. 18-9-58.

పై దేవస్థానములో సుమారు 5000/- రూపాయలు విలువగల క్రొత్త కట్టడములు, 2 అం. ల పైపులైను కొండపైకి వేయుటకు టెండర్లు 22-9-58 తేదీ సాయంత్రం 4 గం.ల లోగా దేవస్థానం ఎగ్జిక్యూటివ్ ఆఫీసరుగారికి ఎర్నెస్టు డిపాజిటుతో సహా పంపుకొన వచ్చును. వివరము లన్నియూ దేవస్థానం ఆఫీసులో తెలుసుకొన వచ్చును.

(సం.) కె. ఎ. రామచంద్రరాజు,
ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్,
విజయవాడ, 18—9—58.

రేడియో

మంగళ॥ సెప్టెంబరు 16

విజయవాడ

ఉదయము : 6-30 శుభోదయం; 6-35 ప్రసార తరంగిణి; 6-40 భక్తి రంజని : విశాఖకీర్తి; 7-0 (తె. వా); 7-15 నాదస్వరం; 7-45 సంగీత శిక్షణ; మధ్యాహ్నము : మహిళా సమాజం (హైద్రాబాదునుండి రిలే); 1-30 వి. ఎస్. రాజ అయ్యంగార్; 1-50 (తె. వా); సాయంత్రం : 6-0 స్థానిక ప్రకటనలు; 6-15 గ్రామస్థులకు; 7-0 (తె. వా); 7-15 గ్రామస్థులకు; 7-30 విశాఖ స్తుతి : నిలయ విద్వాంసులు; 8-0 నూళ్ల సత్యనారాయణ; 8-30 గానసంజరి; 9-15 సాహిత్యసంధిని; 9-30 ఎ ఐ ఆర్ వాద్యబృందము; 10-0 దోమాడ చిట్టి అబ్బాయి : నాదస్వరము; 10.30 సమాప్తి.

హైద్రాబాద్

ఉదయము : 6-50 సుప్రభాత్; 7-15 దోమాడ చిట్టి అబ్బాయి : నాదస్వరం (విజయవాడనుండి రిలే), 8-15 (హిం. వా); మధ్యాహ్నం : 12-30 మిశ్రమాధుని; 1-0 మహిళా సమాజం; 1-30 వాద్యగోష్ఠి : నిలయ విద్వాంసులు; 1-50 (తె. వా) 2-10 (ఉ. వా); సాయంత్రము : 6-0 స్థానిక ప్రకటనలు; 6-15 గ్రామసీమ; 7-0 (తె. వా); 7-15 గ్రామసీమ; 7-45 శ్రోతల వుత్తరాలకు జవాబులు; 7-50 నారాయణతీర్థుల తరంగాలు; 8-20 మహ్మద్ సుభాన్ ఖాన్ : తబ్లా, 8 30 కర్ణాటక సంగీతము; 9-0 (ఆం. వా); 10-0 కర్టన్ హౌన్సేక్ : ఖయాల్, మహమ్మద్ సుభాన్ ఖాన్ : తబ్లా; 10-30 సమాప్తి.

మద్రాసు - (బి)

ఉదయము : 7-0 (తె. వా), 7-15 వాద్యసంగీతము : నిలయవిద్వాంసులు 8-0 (ఆం. వా); మధ్యాహ్నం : 12-0 పార్థసారథులకు; 1-0 మద్రాసు ఎ వలె; 1-40 గీతమంజరి; 1-50 (తె. వా); 2-0 అశాకవాణి రికార్డులు; సాయంత్రము : 5-50 స్థానిక ప్రకటనలు; 6-0 (ఆం. వా); 6-15 గ్రామస్థులకు 7-0 (తె. వా); 7-15 గ్రామస్థులకు; 7-45 మద్రాసు ఎ వలె; 9-0 (ఆం. వా); 10-0 మద్రాసు ఎ వలె; 10-30 సమాప్తి.

లేఖలు

నడిపూడ్లో పీనుగులదొడ్డి

మహాశయా,

మూడ్వ గవర్నమెంటుడిస్పెన్సరీకి సంబంధించిన పోస్టుమార్టం గది పరిస్థితి చాలా అధ్వాన్నంగా వుంది. పైన కప్పులేదు. కర్మంచాలక వర్షంవస్తే పీనుగు హాస్పటల్‌లో పడి వుండవలసిందే. అంతేగాక యీ గదిలోగడ గ్రామానికి ఎడంగా కట్టబడినా, ఇప్పుడు మూడ్వ గ్రామం గండులోల్లు వెళిపోయినందున, పీనుగుదొడ్డి నడిపూడ్లో వుండిపోయింది. సరిగా పాటులేక, కవాలను కోసే సందర్భాల్లో చుట్టుపట్ల యిండ్లవారికి బాధాకరంగా వుంటోంది. గ్రామం వెళిగిపోయి ఏడుగులదొడ్డికి చుట్టూ యిండ్లు ఏర్పాటైగూడా రెండు సంవత్సరాలు దాటినా, యింతవరకు ఆగదిని మార్చటం జరుగలేదు. ప్రభుత్వం వెంటనే ఆదొడ్డిని గ్రామానికి ఎడంగా ఏర్పాటుచేసి గదికి పైకప్పు, చుట్టూమరుగుపుంజేలా నిర్మాణం చేయటం అవసరం. పాడర్ నిర్మాణంవల్ల అనేక ప్రమాదాలుజరిగే ప్రమాదాన్ని నివారణ చేయుట వెంటనే అవసరంపాలని ప్రభుత్వాన్ని కోరుచున్నాను.

టి. రామాంజనేయులు,
కమ్యూనిస్టుపార్టీ అధ్యక్షుడు,
మూడ్వ.

ప్రకటన

పెలువడింది!

ఉత్తరాంధ్ర రూపంలోనున్న నవల

వెల : రు 3-00

(పోస్టేజి అదనం)

విశాలాంధ్ర పబ్లిషింగ్ హౌస్, విజయవాడ
పీపుల్స్ బుక్ హౌస్, హైద్రాబాద్.

క్విమోయ్‌లోని చాంగ్ సేనల ఉక్కిరిబిక్కిరి

కొమింటాంగ్ సైనికాధికారుల ఆందోళన

తైపే, సెప్టెంబరు 13

క్విమోయ్ దీవిలోని లక్షమంది కొమింటాంగ్ సేనలు ఆహార పదార్థాలు, ఆయుధాలలేక నానాఅవస్థలు పడుతున్నవని తెలుస్తున్నది.

చైనా మరఫిరంగులు తురిపిస్తున్న అగ్నివర్షంతల్ల కొమింటాంగ్ నావలు క్విమోయ్ దీవికి సరఫరాలు చేరవేయలేకపోతున్నవి. ఈ దిగ్బంధనం నేటికి మూడురోజులుగా అవిచ్ఛిన్నంగా కొనసాగుతూంది.

చైనా దిగ్బంధనాన్ని విచ్ఛిన్నం చేయటానికి అమెరికా యుద్ధనౌకలు ఏమాత్రం తోడ్పడటం లేదని కొమింగ్‌టాంగ్ సైనికాధికారులు అంటున్నారు.

చైనా భూభాగంలోగల శత్రుస్థావరాలపై విమానదాడులు సాగించినా నాశనం చేసినప్పుడు మాత్రమే ఈ దిగ్బంధాన్ని విచ్ఛిన్న మౌనచ్చనీ అంటుందని చాంగ్ మహా సైనికాధికారులు వ్యాఖ్యానిస్తున్నారు.

క్విమోయ్‌లోని కిన్‌మెన్ నగరంలోగల కొమింగ్‌టాంగ్ సైనికాధికారులు నిన్న పత్రికా విలేఖరులతో మాట్లాడుతూ, ఈ దిగ్బంధనం ఇలాగే కొనసాగితే, కొమింగ్‌టాంగ్ సేనలు నిలబడలేకపోవచ్చునని ఆందోళన వెలిబుచ్చారు.

ఈ దిగ్బంధాన్ని ఛేదించడం సాధ్యమో కాదో కూడా చెప్పలేని స్థితిలో ఉన్నామని అమెరికా సైనికాధికారి ఒకరన్నారు.

విమానాలుకూడా దరిదాపులకు రాజాలని పరిస్థితి

నౌకలలో క్విమోయ్‌కి సరకులను చేరకేయలేని పరిస్థితి ఏర్పడినప్పటికీ, విమానాలద్వారా అయినా సప్లయి అను అందజేయడానికి అమెరికావారి తోడ్పాటులో కొమింటాంగు అధికారులు పూనుకున్నారు. కాని, చైనావారి దిగ్బంధనం ఈ ప్రయత్నాన్నికూడా సాగనివ్వలేదు. చైనా సైనికులు విమాన విధ్వంసక ఫిరంగులను గురిపెట్టి ప్రేల్చుచుండటంతో కొమింటాంగు విమానాలు క్విమోయ్‌దీవి దరిదాపులకుకూడా పోజాలక వెనుదిరిగి తైవాన్‌కిపరుగులు తీస్తున్నాయి.

తైవాన్ సమస్య బ్రిటను వైఖరి

మాక్మిలన్ వివరణ

లండన్, సెప్టెంబరు 12

తైవాన్ ప్రాంతరక్షణకు అమెరికా ప్రభుత్వం బ్రిటిష్ వారి సైనిక సహాయాన్ని అభ్యర్థించటంగానీ, వారికి సైనికసహాయం అందజేస్తానని బ్రిటిష్ ప్రభుత్వం వాగ్దానం చేయటంగానీ, జరగలేదని బ్రిటిష్ ప్రధాని హెరాల్డ్ మాక్మిలన్ నేడు తన నియోజకవర్గం, బ్రోమ్లీలో జరిగిన ఒక ప్రత్యేక సమావేశంలో ప్రకటించారు.

బ్రిటిష్ ప్రధాని మధ్యప్రాచ్యం గురించి ఇలా మాట్లాడారు:

"బరాక్ ద్వారా, మిత్రరాజ్యమైన అమెరికా సంపూర్ణ సహకారంతో, మనం మధ్యప్రాచ్యంలో ఇటీవల తీసుకున్న చర్యలు ఆ ప్రాంతంలో సుస్థిర శాంతికి దోహదం చేయగలవు" అని అన్నారు.

తరువాత మాక్మిలన్ అణ్వస్త్ర పాటవ పరీక్షల నిలుపుదల గురించి ప్రస్తావించారు.

"మన శాస్త్రవేత్తలు సాధించిన విజయాలవలన, అణుశాస్త్ర రంగంలో అమెరికాతో ఇటీవల ఏర్పడిన మాత. సహకారంవలన, అమెరికాతో కలిసి అణ్వస్త్ర పాటవపరీక్షల నిలుపుదలకు మనం ఒక సంయుక్త ప్రతిపాదన చేశాం.

అణ్వాయుధ పరీక్షలపై అంతర్జాతీయ తనిఖీకి ఖాయిదాను, ఈ ప్రతిపాదనలు దోహదం చేయగలవని తద్వారా అణ్వాయుధ పాటవపరీక్షలు శాశ్వతంగా నిర్దుష్టీకరణకు మార్గం సుగమం కాగలదని నేను ఆశిస్తున్నాను." అని అన్నారు.

మూడో పంచవర్ష ప్రణాళిక ముసాయిదాను త్వరలో ప్రకటిస్తామని లోక్ సభలో ప్రణాళికాశాఖ ఉపమంత్రి శ్రీ ఎన్. ఎస్. మిశ్రా వెల్లడించారు.

'పన్నుల ఎగవేత దేశద్రోహ నేరం'

శ్రీ రంగారెడ్డి హెచ్చరిక

హైదరాబాద్, సెప్టెంబర్ 18

పన్నుల ఎగవేత అనేది దేశద్రోహ నేరమని, సమాజం పన్నుల ఎగవేతగాళ్ళను వెలివేయాలని ఆంధ్రప్రదేశ్ హోమ్‌మంత్రి శ్రీ కె. వి. రంగారెడ్డిగారు నేడిక్కడ అన్నారు. ఆంధ్రప్రదేశ్ ధాన్యం, నిత్యావసర వస్తువుల సంఘం ప్రథమ మహాసభను ప్రారంభోత్సవం జరుపుతూ శ్రీ రంగారెడ్డి పైవిధంగా అన్నారు. రాష్ట్రం అంతటనుండి సభకు దాదాపు 100 మంది ప్రతినిధులు హాజరైనారు. ఈ సభకు శ్రీ భగవాన్‌దాస్ అగర్వాల్ అధ్యక్షత వహించారు.

సోషలిస్టు సమాజాన్ని నిర్మించడంలో వ్యాపారవర్గాలు ప్రముఖ పాత్ర నిర్వర్తించాల్సి వుంటుందని శ్రీరంగారెడ్డి అన్నారు ఈ లక్ష్యాన్ని చేరాలంటే వ్యాపారస్థుల హృదయ పూర్వక సహకారం అవసరమన్నారు. దేశం నేడు లేమిని, నిరక్షరాస్యతను పారద్రోలేందుకు నిరంతర పోరాటం సాగిస్తూంది. ఇట్టి సమయంలో ఎవరైనా పన్నులు ఎగవేశారంటే అది దేశద్రోహనేరం క్రిందనే జమ అవుతుంది. అందుచేత సమాజంలోని ప్రజలంతా తమకుతమే అటువంటి ఎగవేతగాళ్లను సహించరాదని, సమాజంనుండి బహిష్కరించాలని శ్రీ రంగారెడ్డి ఉద్బోధించారు.

అక్కడకు పన్నుకు వ్యతిరేకంగా ధాన్యం వ్యాపారులు సాగిస్తున్న ఆందోళన గూర్చి కూడా శ్రీ రంగారెడ్డి ప్రస్తావించారు. వ్యాపారుల ఆందోళన సరియైంది కాదన్నారు. ఇంతకూ అక్కడకు పన్ను అనేది వారేమీ తమ లాభాలనుండి చెల్లించేది కాదన్నారు. వారు చెల్లించేపన్నుల్లో ప్రతి ఒక్క నయాపైసా కూడా వినియోగదారుడినుండి వసూలు చేసేదే. పన్ను వసూళ్ళ పద్ధతిలో కొన్ని లోపాలుంటే వుండవచ్చు. కాని అలాంటివన్ని పరస్పర అవగాహన, ఒప్పందాల ద్వారా తొలగించుకోవచ్చునని శ్రీ రంగారెడ్డి అన్నారు.

రాయబారిగా శ్రీ చాగ్లా

న్యూఢిల్లీ, సెప్టెంబరు 13

ప్రస్తుత బొంబాయి హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా వుంటున్న శ్రీ మహ్మద్ కరీం కరీమ్ చాగ్లా అమెరికాలో భారత రాయబారిగా నియమించబడ్డట్టు నేడు అధికార ప్రకటన వెలువడింది.

శ్రీ చాగ్లా నూతన పదవిని 1958 అక్టోబరులో స్వీకరిస్తారని కేంద్ర విదేశ వ్యవహారాల మంత్రిత్వశాఖవారు చేసిన ప్రకటనలో వుంది.

ఇటీవల జరిగిన ముంబాయి తుంభ కోణంపై న్యాయవిచారణజరిపినవ్యక్తి శ్రీ చాగ్ల అన్న విషయం పాఠకులకు సుపరిచితమే.

ఇరాక్ సైన్యాధిపతి తొలగింపు

బాగ్దాద్, సెప్టెంబరు 18

ఇరాక్ ఉపప్రధాని అబ్దుల్ సలీమ్ ఆరిఫ్‌ను ఇరాక్ ఉప సైన్యాధిపతి పదవినుండి తొలగిస్తూ ఇరాక్ ప్రభుత్వం ఉత్తర్వు జారీచేసినట్లు నిన్నరాత్రి బాగ్దాద్ రేడియో ప్రకటించింది.

"ప్రజా క్షేమం దృష్ట్యాను, రక్షణమంత్రిత్వ శాఖ సూచన మేరకు ఆరిఫ్‌ను ఉపసైన్యాధిపతి పదవినుండి తొలగించడమైనదని ప్రభుత్వ ఉత్తర్వులో వుంది.

సలీమ్ ఆరిఫ్ జూలై 4న సైనికాధికార పదవిని స్వీకరించారు.

శ్రీ ఎన్. జి. రంగాకు కొత్తపదవి

న్యూఢిల్లీ, సెప్టెంబరు 12

లోక్‌సభ పబ్లిక్ అకౌంట్స్ కమిటీ అధ్యక్షుడుగా శ్రీ యన్. జి. రంగా గారిని నియమించారు. ఇంతకుపూర్వం ఈ కమిటీ అధ్యక్షుడుగావున్న శ్రీ టి. యన్. సింగ్ ప్రణాళికాసంఘ సభ్యుడుగా నియమించబడటంవల్ల ఎర్పడిన ఖాళీని ఈ విధంగా భర్తీ చేశారు.

రోడ్డురవాణాకార్పొరేషన్‌కు కేంద్ర రైల్వేబోర్డు పెట్టుబడి

హైదరాబాద్, సెప్టెంబరు 13

కేంద్ర రైల్వేబోర్డువారు ఈ సంవత్సరం ఆంధ్రప్రదేశ్ రోడ్డు రవాణా కార్పొరేషన్‌కు 40 లక్షల రూపాయలు పెట్టుబడి పెట్టడానికి అంగీకరించినట్లు నేడిక్కడ తెలియవచ్చింది. ఇలాగే గత సంవత్సరం కూడా మరో 60 లక్షల రూపాయల్ని పెట్టుబడి వాటా వుండడానికి అంగీకరించింది.

ఈ నిర్ణయం ఇటీవల రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శ్రీ ఎన్. పి. పాయ్ ఢిల్లీ పర్యటనప్పుడు జరిగింది శ్రీ పాయ్ ఆంధ్రప్రదేశ్ రోడ్డు రవాణా కార్పొరేషన్ అధ్యక్షులు కూడా. అయన ఢిల్లీలో వున్నప్పుడు ఈ విషయమై కేంద్ర రైల్వేబోర్డు అధికారులతోను, పరిశ్రమల సంఘం తోను చర్చలు జరిపారు. (వి. వి.)

ఆహార పరిస్థితిపై కాంగ్రెసు కార్యవర్గం చర్చ

న్యూఢిల్లీ, సెప్టెంబరు 18

ఇక్కడ సమావేశమైన కాంగ్రెస్ కార్యవర్గం వారు దేశాన్నెదుర్కొంటున్న ఆహార పరిస్థితిని పరిష్కరించేందుకై తీసుకోవాల్సిన అనేక చర్యలపై చర్చలు జరిపారు. ఈ సమావేశం 7 గంటలపాటు జరిగింది. సమావేశంలో ఆహార పరిస్థితిని ప్రత్యేకంగా చర్చించారు. అదేవిధంగా ప్రత్యేకంగా చర్చించారు. ఈ సమావేశం తీర్మానాలు త్వరలో విడుదల కానున్నవి.

సింగరేణి గనులకు కేంద్రం సహాయం

హైదరాబాద్, సెప్టెంబరు 13

దక్షిణ భారతదేశంలోనే పెద్దదైన సింగరేణి బొగ్గు గనుల విస్తరణకు 4½ కోట్ల రూపాయల ఆర్థిక సహాయం చేయడానికి కేంద్రప్రభుత్వం నిశ్చయించిందని యిక్కడ గురువారం తెలియవచ్చింది. సింగరేణి బొగ్గుగనులపై తుదకు రాష్ట్రప్రభుత్వ యాజమాన్యానికే కేంద్రం అంగీకరించింది.

ఈ విస్తరణ పథకంక్రింద ద్వితీయ ప్రణాళికాంతానికి సింగరేణి గనుల్లో బొగ్గు ఉత్పత్తి రెట్టింపు అవుతుందని అంచనా వేయబడింది.

ఈవారం మొదట్లో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రతినిధులమధ్య జరిగిన సంప్రతింపులలో ఈ నిమయమై నిర్ణయంతీసుకోవడం జరిగింది.

అయితే సింగరేణి బొగ్గుగనుల అభివృద్ధికై కేంద్ర పెట్టుబడి వాటా నిమిత్తి, అప్పుకు సంబంధించిన నిమయమై యింకా ఎట్టి ఒప్పందమూ కుదరలేదు. బొగ్గుగనులపై ఆంధ్రప్రభుత్వ యాజమాన్యానికే కూడా కేంద్రం అంగీకరించింది.

ఈ విషయాలపై శాస్త్రి ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి, కేంద్ర ఉక్కు పరిశ్రమల, గనుల మంత్రి శ్రీ సర్దార్ స్వర్ణసింగ్‌ల మధ్య ఢిల్లీలో సంభాషణలు జరిగాయని నేడిక్కడ అధికార ప్రతినిధి తెలియజేశారు.

ఢిల్లీలో జరిగిన అధికారుల సభలో రాష్ట్ర ప్రభుత్వం తరపున ప్రధాన కార్యదర్శి శ్రీ పాయ్; పరిశ్రమల కార్యదర్శి శ్రీ ఆర్. ప్రసాద్, సింగరేణి గనుల మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ టి. ఎస్. గిరియనీ పాల్గొన్నారు. (వి. వి.)

పాఠ్యపుస్తకాల జాతీయకరణ

హైదరాబాదు, సెప్టెంబరు 18

పాఠ్యపుస్తకాల జాతీయకరణవల్ల ప్రైవేటుయాజమానులకు కలిగే నష్టం ఏమీ లేదనీ అందుకని వారికి ఆందోళన అనవసరమనీ ఆంధ్ర ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డిగారు నేటి ఉదయం ఆంధ్ర ప్రదేశ్ ప్రైవేటు యాజమానుల సభలో ప్రసంగిస్తూ చెప్పారు ప్రభుత్వం ఈ సంవత్సరము ఒక్క పుస్తకంతోనే మొదలు పెట్టిందనీ, ఈ జాతీయకరణ దశలవారీగా జరుగుతుందనీ అన్నారు. పూర్తి జాతీయకరణం పదేళ్లకుకాని అమలులో రాదనీ, ఈలోగా ప్రైవేటు యాజమానులు క్రమంగా ఇతర పనులను చేపట్టవచ్చునని చెప్పారు.

మహాసభకు శ్రీ ఎస్. స్వామినాథన్ అధ్యక్షత వహించారు.

ప్రభుత్వ నిర్ణయలవల్ల కొన్ని ప్రైవేటు సంస్థలు నష్టపోతాయనీ, వస్తున్నదని అంటున్నారు. దానివల్ల నష్టం వస్తున్నదంటున్నారు. ఈ నష్టం వస్తున్నదెవరికి? కార్మికులకా? చాలా ప్రైవేటు పాఠ్యగ్రంథాల మీద ఆధారపడుతుంటారు. ఒకవేళ అలాంటి ప్రైవేటులోపాలు చేసే ప్రైవేటు కార్మికులను పాఠ్యగ్రంథాలను అచ్చుచేసే ఇతర ప్రైవేటులలోకి తీసుకోవచ్చును. అదీగాక సంధ్యాయతి ఫారాలు, నోట్లపుస్తకాలలాంటి క్రొత్తపనులు ప్రైవేటులకు వస్తాయి అని శ్రీ సంజీవరెడ్డిగారన్నారు.

టెండర్ల పద్ధతిని రద్దుచేయడంవల్ల చిన్న ప్రైవేటువారు దెబ్బతింటారు కాబట్టి ఆ పద్ధతిని రద్దు చేయడానికి వీల్లేదని ఆయన చెప్పారు. (వి. వి.)

పార్లమెంటు హాలులో చిత్రపటాలు

న్యూఢిల్లీ, సెప్టెంబరు 12

పార్లమెంటు సెంట్రల్ హాలులో రవీంద్రనాథ్ ఠాగూర్, సురేంద్రనాథ్ బనర్జీ, తేజ్‌బహదూర్ సప్రూ చిత్రపటాలను రాష్ట్రపతి రాజేంద్రప్రసాద్ నేడు ఆవిష్కరించారు.

సాంబవరం హరిజనుల స్థితిగతులు

విజయవాడ, సెప్టెంబరు 13

కృష్ణాజిల్లా సాంబవరం గ్రామంలో హరిజనులపై కొందరు సవర్ణులు దాడిచేసిన ఉదంతాన్ని పరిశీలించడంలోనూ హరిజన సేవక సంఘం ఆ ప్రదేశాల తరపున ఒక హ్యాండ్ బిల్లు సంఘం నుండి తిరిగి పంచింది.

అక్కడకు మూడు 42 హరిజనుల ఇళ్ళు తగులబెట్టబడినవి, వారందరికీ ప్రభుత్వం సముచిత సహాయం చేయాలనీ, ప్రధాని నిశ్చయించుకూడా కొంత సహాయం ఇవ్వాలనీ వారు సూచించారు.

ఈ సమస్యాత్మక సంఘంలో హరిజనులకు సంఘం కార్యదర్శి శ్రీ వి. వసంతరావు, కార్యవర్గ సభ్యులు శ్రీ వేముల కొమ్మయ్య, సాధు సుబ్రహ్మణ్యం, పి. పోలయ్య, వి. లక్ష్మీనరసింహం గారు వెళ్లారు.

1956వ సంవత్సరం మొదటి 8 నెలల్లోనూ మన దేశంలో 19.68 లక్షల టన్నుల పంచదార ఉత్పత్తి అయింది.

రేరుపై శాంతిభద్రతలు

శ్రీ కృష్ణయ్యర్ వివరణ

తిరువూర్, సెప్టెంబరు 13

శాంతిని కాపాడవలసిన బాధ్యత పోలీసులదనీ, రాష్ట్రంలో శాంతియుత పరిస్థితులు నెలకొనాలంటే పోలీసులకు, ప్రజలకు మధ్య సమరసభావం ఉండాలనీ కేరళ న్యాయశాఖామంత్రి శ్రీ వి.ఆర్. కృష్ణయ్యర్ పోలీసు ఉత్సవాల సందర్భంలో బహిరంగ ప్రదానం చేస్తూ చెప్పారు.

వాతావరణం సామరస్యమయంగా ఉన్నప్పుడు పోలీసుల బాధ్యత మరీ ఎక్కువగా ఉంటుందన్నారు కేరళలోపలా, వెలుపలా కూడా భయభీతులను వ్యాపింపజేసే ప్రచారం సాగుతున్నదనీ, అలాంటి ప్రచారాన్ని అరికట్టేరీతిగా పోలీసులు నడవడి వుండాలనీ ఆయన అన్నారు.

పోలీసులు ప్రజలలోనుంచి చిన్నవారు. అందుకని నిష్పక్షపాతి లోపల ఏర్పడిందనడం అసంగతం. తాము నిర్వర్తించవలసిన మర్యాదపూర్వకభావం పోలీసులలో రాకూడదు. ఇటీవల క్లిష్టపరిస్థితులు చాలా ఏర్పడ్డాయి. అయినప్పటికీ పోలీసులు ఎంతో నిగ్రహంతో వ్యవహరించి ఆదర్శప్రాయులయ్యారు అని శ్రీ కృష్ణయ్యర్ అన్నారు

పోలీసులలో ఎక్కడైనా పక్షపాతం కనిపించితే తీవ్ర శిక్షకు వారు పాత్రులవుతారు. ఏ పోలీసు అయినా తన విధిని నిర్వర్తించడంలేదని తెలిస్తే ప్రజలు సంగతిని ఉన్నతాధికారుల దృష్టికి కొనిరావాలి పోలీసులంతా విధి నిర్వహణంలో లోపం చేయరు ఒకవేళ చేశారేఅనుకొందాం. అప్పుడు సంక్షుభితులు ఉండనే ఉన్నారు అందుకని మిథ్యాదోషణలతో కాలం పుచ్చటం మంచిదికాదు. కేంద్ర హోంమంత్రికీ, రాష్ట్రపతికీ అర్జీలు పంపుతూ వేదనకన్నా ఈ రాష్ట్రంలోనే న్యాయంకోసం పాటుపడటం మంచిది.

పోలీసులు రాజకీయవాదులు ప్రయోజనాలకు బానిసగా వుండరాదు అని శ్రీ కృష్ణయ్యర్ హితవు చెప్పారు.

బ్రిటన్‌లో ఎన్నికలు వాయిదా

లండన్, సెప్టెంబరు 18

ఊహించని పరిస్థితి ఏదైనా ఏర్పడితేతప్ప, ఈసంవత్సరం బ్రిటన్‌లో జనరల్ ఎన్నికలు జరగవని, నిన్న బ్రోమ్లీలో జరిగిన కన్సర్వేటివ్ పార్టీ సమావేశంలో బ్రిటిష్ ప్రధాని మాక్మిలన్ తెలియజేశారు.

ఈ సంవత్సరం కన్సర్వేటివ్ ప్రభుత్వం ఆర్థికరంగంలో కొన్ని విజయాలను సాధించిందనీ, దేశంలో పరిస్థితి లేబర్‌పార్టీకి ప్రస్తుతం అనుకూలంగా వున్నందున ఈ సంవత్సరమే బ్రిటన్‌లో జనరల్ ఎన్నికలు జరపాలని బ్రిటిష్ ప్రభుత్వం ఆలోచిస్తున్నదని కొందరి వారాలుగా దేశంలో వ్యాపించిన వదంతులను పురస్కరించుకొని బ్రిటిష్ ప్రధాని ఈ ప్రకటన చేశారు.

న్యూయార్క్‌లో మొరార్జీ

న్యూయార్క్, సెప్టెంబరు 13

అమెరికా - భారతదేశాల మధ్య అంగీకృతమైన విషయాలు వున్నాయనీ, వీటిని మరింత అభివృద్ధి పరచేందుకు అమెరికాలో చదువుతున్న విద్యార్థులు "అనధికార రాయబారులు"గా పనిచేయాలనీ భారతదేశ విద్యార్థులు పాల్గొన్న ఒక సమావేశంలో ఆర్థికమంత్రి శ్రీ మొరార్జీ అన్నారు.

ఇండియా లీగ్ అధ్యక్షులు శ్రీ జె. జి. సింగ్ ఈ సమావేశానికి అధ్యక్షత వహించారు. శ్రీ సింగ్ మాట్లాడుతూ, ఈ సంవత్సరము భారతదేశ, అమెరికాల మధ్య స్నేహం మునుపెన్నడూ లేనంతగా పెరిగిందని అన్నారు.

మొరార్జీ దేశాయ్ ఈ రాత్రి నెల్సన్ రాక్‌ఫెల్లర్ చేసిన విందులో పాల్గొన్నారు. కామన్‌వెల్త్ దేశాల ఆర్థిక మహాసభలో పాల్గొనటానికి శ్రీ మొరార్జీ రేపు మాంట్రియల్ వెడతారు.

మధ్యప్రాచ్యంలో సంప్రతింపులు ముగించుకొని విదేశ కార్యదర్శి హామర్షోల్డ్ న్యూయార్క్ చేరారు.

మందుల పరిశ్రమకు సోవియట్ సహాయం

న్యూఢిల్లీ, సెప్టెంబరు 12

భారతదేశంలో మందుల పరిశ్రమను స్థాపించేందుకు సోవియట్ ప్రభుత్వం రెండు సంవత్సరాలక్రితం చేసిన ప్రతిపాదనను, భారత ప్రభుత్వం ఇప్పుడు అంగీకరించిందని తెలుస్తున్నది. ఈ పరిశ్రమ స్థాపనకు అయ్యే ఖర్చు, 9 కోట్ల రూపాయలూ సోవియట్ ప్రభుత్వం దీర్ఘకాల అప్పుక్రింద సహాయం చేస్తుంది.

1956 సంవత్సరంలోనే ఈ ప్రతిపాదన జరిగింది. ఒప్పందం కుదుర్చుకునేందుకు అప్పుడొక సోవియట్ ప్రతినిధివర్గం కూడా భారతదేశానికి వచ్చింది. అయితే కేంద్ర వాణిజ్య పరిశ్రమల మంత్రివర్గం, ప్రభుత్వ ఉద్యోగి డాక్టర్ నాగరాజు సలహాపై సోవియట్ ప్రతిపాదనను త్రోసి వేసింది.

అయితే కేంద్ర ప్రభుత్వం యార్క్-పార్ట్‌ఖోమ్ అనే అమెరికా సంస్థతో వొప్పందం కుదుర్చుకొంది. ఆసంస్థ పింప్రీలోని మందుల ఫ్యాక్టరీ అభివృద్ధిచేసేందుకు ఒప్పందంకుదిరింది. అలాగే ప్రయివేట్ రంగంలో మరికొన్ని మందుల పరిశ్రమలను స్థాపించేందుకు ప్రభుత్వం అనుమతించింది.

ఇప్పుడు పైపెప్పందాలు నష్టదాయకమైనవని రుజువయింది. పార్ట్‌ఖోమ్ అమెరికన్ సంస్థ, మందుల తయారుచేసే పద్ధతిని భారతీయులకు రహస్యంగా వుంచుతుంది. అంతేగాక, భారత ప్రభుత్వం ఆ మందులు కనుగొన్నవారికి 10 సంవత్సరాలవరకు రాయల్టీలు చెల్లిస్తానని అంగీకరించింది. ఈ రాయల్టీలను, ఆదాయాన్ని మన నుండి మినహాయించారు. డాలర్లలో చెల్లిస్తున్నారు.

సోవియట్ ప్రభుత్వం మందులు తయారుచేయటంలో భారతీయులకు శిక్షణ నిస్తామనీ ప్రతిపాదించింది. అప్పుడు 10 సంవత్సరాలలో తీర్పవలసిందిగా కోరింది. రాయల్టీలు తీసుకోమని చెప్పింది.

కాని వాణిజ్య, పరిశ్రమలమంత్రి వర్గం 2 సంవత్సరాలక్రితం ఈ ప్రతిపాదనలను త్రోసివేసింది.

ఈ వ్యవహారంలో ప్రధాని నెహ్రూ ఇప్పుడు జోక్యం చేసుకున్నారు. ప్రధాని నెహ్రూ గత ఆదివారం సోవియట్ ప్రభుత్వం భారతదేశంలో మందుల పరిశ్రమ త్వరలో స్థాపిస్తుంది.

ప్రధాని నెహ్రూ ఈ ప్రతినిధివర్గంతో జరిపిన చర్చలద్వారా సోవియట్ ప్రభుత్వం భారతదేశంలో మందుల పరిశ్రమ త్వరలో స్థాపిస్తుంది.

అమెరికాదురాక్రమణను నిరసిస్తూ ఉద్యమం

లండన్, సెప్టెంబరు 14

క్విమోయ్ విషయంలో అమెరికా జోక్యం కలిగించుకోవడాన్ని "బిఫోర్ లైన" బ్రిటిష్ ప్రజలందరూ ఖండించాలని లండన్‌లోని "సోషలిస్టు సంఘీభావ సమితి" నేడిక్కడ విజ్ఞప్తిని ప్రకటించింది. జేబులు పట్టి పార్టీ మంటు సభ్యులు ఈ సమితినిఏర్పాటు చేశారు.

చైనా కమ్యూనిస్టు ప్రభుత్వాన్ని బ్రిటిష్ ప్రజలు ఎన్నడో గుర్తించారనీ, క్విమోయ్ తదితర తీరప్ర ప్రాంతాల్లో అమెరికా సహాయం, చైనా ప్రభుత్వానికి యుద్ధాన్ని ప్రకటించటం తప్ప మరేమీకాదనీ సాధన సమితి వారు విజ్ఞప్తిలో ప్రకటించారు.

అనేకయుద్ధాలు జరుగుతున్న అనేక సాయుధ ఘటనలను అమెరికా ప్రభుత్వం గుర్తించని నిరాకరించటమే నేటి సంక్షోభానికి ప్రధాన కారణమని, అందుచేత చైనా ప్రభుత్వానికి వారాసలో వెంటనే ప్రాతినిధ్యం కలిగించాలనీ సోషలిస్టు సాధన సమితి విజ్ఞప్తిలో ప్రకటించింది.

రాజకీయ పార్టీలకు కంపెనీల విరాళాలు

నిషేధించాలని రాజ్యసభలో బిల్లు

న్యూఢిల్లీ, సెప్టెంబరు 12

దేశంలోని జాయింట్ స్టాక్ కంపెనీలు రాజకీయ పార్టీలకు విరాళాలు గాని, మరేవిధమైన సహాయంగాని యివ్వకుండా నిషేధించే బిల్లును కమ్యూనిస్టు సభ్యుడు శ్రీ భూపేష్ గుప్త నేడు రాజ్యసభలో ప్రవేశపెట్టారు. కంపెనీల చట్టాన్ని సవరించడమే ఈ బిల్లు ముఖ్యోద్దేశం.

ఈ బిల్లును ప్రతిపాదిస్తూ శ్రీ గుప్త ఇటీవల బొంబాయి కలకత్తా హైకోర్టు లిచ్చిన తీర్పులను ఉటంకించారు రాజకీయ పార్టీలకు కంపెనీలు విరాళాలివ్వడం గాని, ధన సహాయం చేయడంగాని, భారతదేశంలో ప్రజాస్వామ్యం అభివృద్ధికి కాకుండా సంక్షేమరాజ్యంలో పరిపాలనా విధానాలకు కూడా అత్యంత ప్రమాదకరమనిబొంబాయి, కలకత్తా హైకోర్టులు తీర్పు యిచ్చిన విషయం పాఠకులకు విదితమే.

శ్రీ గుప్త తన ప్రసంగంలో యింకా యిలా అన్నారు:

హైకోర్టు తీర్పుల్ని అమలుపర్చడంలో ప్రభుత్వం విఫలమైంది. ఫలితంగా ప్రజాస్వామ్యానికి పట్టే ప్రమాదాన్ని తొలగించడంలోకూడా విఫలమైంది

కాలా కంపెనీ, భారత ఉక్కు కర్మాగారం, బ్రిటిష్ టోయాకు తోటలయజమానులు ఏ విధంగా కాంగ్రెస్ పార్టీకి విరాళాలు వగయిరా యిచ్చి ఆర్థిక సహాయం చేశారో శ్రీ గుప్త వివరించారు. ఈ విరాళాలన్నీ ప్రభుత్వ పారిశ్రామిక విధానాన్ని మార్చుటకేనందుకు ఉద్దేశించబడ్డవేనన్నారు.

పరిశ్రమలమంత్రి శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి మాట్లాడుతూ, సభ్యులంతా ఈ సమస్యను చాలశ్రద్ధగా పరిశీలించాలని చెప్పారు. "ఈ సమస్యపై రాజకీయ పార్టీలన్నీ కలసి రాజకీయ ప్రాతిపదికమీద స్నేహపూర్వకంగా చర్చించుకోవాలి. కాంగ్రెసు పార్టీ తీసుకున్న విరాళాలు బహిరంగంగా తీసుకున్నవే. అందులో రహస్యమేమీలేదు. కేరళ ప్రభుత్వం కాబట్టి బిల్లులో అధ్యాంతరకరమైన అంశాలను ఒప్పుదం కుదుర్చుకున్నదిగాని కాంగ్రెసు ప్రభుత్వమైతే అలా చేసి వుండేదికాదు.

బొంబాయి, కలకత్తా హైకోర్టుల తీర్పుల్లో ప్రస్తావించినట్టుగా విరాళాలనుగూర్చి ఎటువంటి రహస్యమూ వుండగూడదని శ్రీ విశ్వనాథశాస్త్రి కమిటీచేసిన సూచనతో ప్రభుత్వం ఏకీభవించింది. ఆమేరకు కంపెనీల చట్టాన్ని సవరించడానికి బిల్లులో ఒక క్లాజు చేర్చబడుతుంది. ఇది వచ్చే సమావేశంలో తీసుకు రాబడుతుంది" అని శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి అన్నారు.

బిల్లును బలపరుస్తూ ప్ర. సో. సభ్యుడు శ్రీ నిరంజనసింగ్ మాట్లాడారు. "ధనాఢ్యుల అండతో అధికారంలో వుండాలని కాంగ్రెస్ కోరుకుంటోంది. తమ పార్టీకి ఆర్థిక సహాయంచేసిన 'దాతల'కే ఎన్నికల్లో కాంగ్రెస్ టిక్కెట్లులభించాయి" అని ఆయన విమర్శించారు.

చర్చ ముగిసకుండానే సభ సోమవారంనాటికి వాయిదా పడింది. ఈ బిల్లుపై ఇంకా అవధికార దినం నాడు చర్చ సాగించబడుతుంది.

యు. పి. లో అరెస్టులు

లక్నో, సెప్టెంబరు 18

యు. పి. ఆహార ఆందోళన సందర్భంలో నిన్నటికి 2,167 మంది అరెస్టయ్యారని ప్రభుత్వం ప్రకటించింది.

నిన్న 627 మంది అరెస్టయ్యారు, అందులో 249 మంది కమ్యూనిస్టులు, 118 మంది ప్రజాసోషలిస్టులు, 74 గురు సోషలిస్టులు, 118 మంది జనసంఘానికి చెందినవారు, 68 మంది మిగిలిన పార్టీలకు చెందినవారు.

ప్రెసిడెంటు
ఫౌంటెన్ కలము

శూలహారిణి


పరిణామశూలంకు లేక కడుపు నొప్పులకు ప్రసిద్ధిగాంచిన దివ్యౌషధము. పైత్యాది ఎన్నివంత్సరముల నుంచియున్నను, ఎంతబోదా వుప్పు సేవించియున్నను, ఏ వయసులో యున్నను ఆపరేషన్ లేకనే బాగుచేయబడును

15 రోజుల మందు ధరీదు రు 20/- ముందుగా రు 5/- అడ్వాన్సు పంపవలెను.

అనుభవ వైద్యశాల
నెల్లూరు ఫోన్ నెం. 71

బ్రాంచి:
177 గోపించప్పనాయక్ వీధి, మద్రాసు-1.

స్టాకిస్టులు: జ్యోతి మెడికల్ హాల్, గవర్నరుపేట, విజయవాడ.

ఐకర్

డీసిల్ ట్రాక్టరు
ఒరిజినల్ ఐకర్ డీసిల్ ఇంజను ఎయిర్ కూల్డు కలిగి బలివైనై పనితనానికి, మన్నికకు
E 21 టైప్

ఆంధ్రప్రదేశ్‌కు సోల్ డిస్ట్రిబ్యూటర్లు:
కిసాన్ ఇంజనీరింగ్ కంపెనీ
ఏలూరు విజయవాడ